www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -293 గురువారం 29 జనవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

# నామినేషన్లు ఘురూ..!

**నామినేషన్ల దాఖలుకు తుది గడువు ఈనెల 30 వరకు**

**సీఎం రాష్ట్రానికి వచ్చేది ఫిబ్రవరి 2న**

**ఫోన్‌ట్యాపింగ్ కేసుల్లో బీఆర్ఎస్ అగ్రనాయకత్వం**

**అంతర్గత కుమ్ములాటల్లో బీజేపీ**

**'పుర'పోరుతో రాజకీయం గరంగరం**

హైదరాబాద్ **జనవరి 28 ప్రజావినికిడి**
మున్సిపల్ ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు ప్రారంభమైంది. తొలిరోజు దాదాపు 900 నామినేషన్లు దాఖలయ్యాయి. అయితే ఏపార్టీ కూడా ఇప్పటి వరకు తమ అభ్యర్థుల్ని ప్రకటించలేదు. ఆశావహులంతా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. దీనికి ఇక రెండు రోజులే గడువు ఉంది. 'పుర' పోరు మొత్తం 15రోజుల్లో ముగియనుంది. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ ప్రాంతాల్లో రాజకీయ వేడి రాజుకుంది. కానీ ప్రధాన పార్టీలన్నీ ఏదో ఒక అంతర్గతమిగతా 2లో...

**మున్సిపోల్స్ హీట్**
**కొలిక్కిరాని అభ్యర్థుల ఎంపిక**
**అమెరికా టూర్‌లో సీఎం**




## మహారాష్ట్ర డిప్యూటీ సీఎం
# అజిత్ పవార్ దుర్మరణం

**బారామతిలో కూలిన ప్రయివేట్ జెట్‌మరో నలుగురు మృతి**



### విజిబిలిటీ లేకపోవడమే కారణమా?

ప్రధాని సహా పలువురు ప్రముఖుల సంతాపం

నేడు అంత్యక్రియలు -విచారణ జరుపుతున్న ఏఏఐబీ, డీజీసీఏ

**పూనే :జనవరి 28 ప్రజావినికిడి**
మహారాష్ట్రలో బుధవారం ఉదయం జరిగిన విమాన ప్రమాదంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ (66) దుర్మరణం పాలయ్యారు. ఆయనతో పాటు విమానంలో ప్రయాణించిన మరో నలుగురు వ్యక్తులు కూడా చనిపోయారు. వీరు ప్రయాణిస్తున్న వీఎస్ఆర్ వెంచర్స్ సంస్థ (ఢిల్లీ)కు చెందిన లియర్‌జెట్-46 విమానం పూనే జిల్లాలోని బారామతి సమీపంలో కుప్పకూలిపోయింది. విమాన రాడార్ అందించిన డేటా ప్రకారండఉదయం 8.10 గంటలకు ఈ విమానం ముంబయిలో బయలుదేరింది. మిగతా 2లో...

## మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా



**ప్రచారం కోసం అమిత్ షా, నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలిపిన రామచందర్ రావు**

**10 రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తామని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు వెల్లడి**

**అమెరికా నుంచి తిరిగి వచ్చాక కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**జనవరి 28 ప్రజావినికిడి**
తెలంగాణలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల ప్రచారం కోసం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ సిన్హా రానున్నారని తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు ఎన్ రామచందర్ రావు తెలిపారు. ఎన్నికల ప్రచారం కోసం జాతీయ నేతలు కూడా వస్తున్నారని ఆయన వెల్లడించారు. పది రోజుల్లో రెండు భారీ బహిరంగ సభలను ఏర్పాటు చేస్తామని, ఉత్తర తెలంగాణలో ఒక సభ, దక్షిణ తెలంగాణలో మరో సభ నిర్వహిస్తామని అన్నారు. మిగతా 2లో...

## ఆధార్ సేవలు ఇకపై ఇంట్లోనే..

### వచ్చేసింది కొత్త యాప్!

**ఆధార్ సేవలను సులభతరం చేస్తూ కొత్త యాప్ పూర్తి వెర్షన్ విడుదల**


**ఇంటి నుంచే మొబైల్ నంబర్, అడ్రస్ అప్‌డేట్ చేసుకునే సౌకర్యం**

**ఒకే యాప్‌లో కుటుంబ సభ్యుల 5 ఆధార్ కార్డుల నిర్వహణ**

**బయోమెట్రిక్ లాకింగ్, క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో పటిష్ఠ భద్రత**

**ఆఫ్‌లైన్‌లో వివరాలు పంచుకునేందుకు సెలెక్టివ్ షేర్ ఆప్షన్**

**ఢిల్లీ జనవరి 28 ప్రజావినికిడి**
ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట ప్రాధికార సంస్థ శుభవార్త చెప్పింది. ఆధార్ సేవలను మరింత సులభతరం చేస్తూ సరికొత్త ఫీచర్లతో కూడిన కొత్త ఆధార్ యాప్ పూర్తి వెర్షన్‌ను బుధవారం అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ ద్వారా పౌరులు ఇకపై ఇంటి నుంచే అనేక ఆధార్ సంబంధిత సేవలను సులభంగా పొందవచ్చు. మిగతా 2లో...




# మేడారం.. జనసంద్రం

**ఘనంగా మహాజాతర ప్రారంభం**

**కొలువు తీరిన సారలమ్మ**

**పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు**

**గద్దెలకు చేరిన పగిడిద్దరాజు, గోవిందరాజు**

**నేడు సమ్మక్క రాక..**

**పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు**



వరంగల్ **జనవరి 28 ప్రజావినికిడి**
మేడారం.. జనసంద్రమైంది.
రెండేండ్లకోసారి జరిగే సమ్మక్క-సారలమ్మ మహాజాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. వేలాది మంది సందర్శకులు పోటెత్తారు. జయజయ ధ్వానాల నడుమ, డోలు వాయిద్యాలు, ఆదివాసీ యువతుల నృత్యాలు, మహిళల పొర్లుదండాల మధ్య కాక కిరణ్ కొమ్ము ఊదుతూ ముందుకు సాగగా.. సారలమ్మను ప్రధాన వడ్డె కాక సారయ్య గద్దెలపై ప్రతిష్ఠించారు. బుధవారం సాయంత్రం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు గద్దెలపైకి చేరడంతో మేడారం మహాజాతరలో తొలి అంకం ముగిసింది.
మిగతా 2లో...

## వికసిత్ భారత్‌కు 2026 పునాది

**: రాష్ట్రపతి ముర్ము**

**పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం**

ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల


2లో.


## గ్రూప్-2 తుది ఎంపిక జాబితా విడుదల

**మొత్తం 905 పోస్టులకు గాను 891 మంది ఎంపిక**

**హారిజంటల్ రిజర్వేషన్‌తో 25 పోస్టుల్లో మార్పులకు అవకాశం**

**కోర్టు ఆదేశాలతో 2 క్రీడా కోటా పోస్టులు రిజర్వ్**

**న్యాయస్థానంలో కేసుల కారణంగా ఫలితాల్లో జాప్యం**




## సీఎంకు పాలన చేతగాక.. తప్పించుకునే యత్నం!

**మునిసిపల్ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించాలి**

**ఆరూరి రమేశ్‌ను బీఆర్ఎస్ లోకి ఆహ్వానించిన కేటీఆర్**

హైదరాబాద్, **జనవరి 28 ప్రజావినికిడి;**రేవంత్‌రెడ్డికి పరిపాలన చేతగాక అప్పుల పేరుతో తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. కేంద్రం, ఆర్బీఐ, కాగ్‌లు నామమాత్రపు రుణాలున్నాయని చెబుతున్నా.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం అప్పుల సంఖ్య పెంచి తప్పుడు లెక్కలు చూపుతోందని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ బీజేపీకి రాజీనామా చేసి తన అనుచరులతో కలిసి బుధవారం తెలంగాణ భవన్‌లో



## ఎయిర్‌పోర్ట్‌లను 350కి పెంచడమే లక్ష్యం

**భారత్ గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మారాలి - తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తాం**

**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడి -ఘనంగా వింగ్స్ ఇండియా ప్రదర్శన ప్రారంభం**



ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# ఆధార్ సేవలు ఇకపై ఇంట్లోనే..

(మొదటి పేజీ తరువాయి)

ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండానే కీలకమైన మార్పులు చేసుకునే సౌకర్యాన్ని కల్పించారు. గతంలో ఉన్న యాప్ కంటే ఈ కొత్త యాప్ ఎన్నో ఆధునిక ఫీచర్లను అందిస్తోంది. వాస్తవానికి ఈ యాప్‌ను 2025 నవంబర్‌లో పరిచయం చేసినా, ఇప్పటివరకు పరిమిత సేవలు మాత్రమే అందుబాటులో ఉండేవి. తాజాగా పూర్తిస్థాయి వెర్షన్‌ను విడుదల చేయడంతో మొబైల్ నంబర్, ఇంటి చిరునామా వంటి వివరాలను ఇంటి నుంచే అప్‌డేట్ చేసుకోవచ్చు. యాప్‌లోని ప్రొఫైల్ సెక్షన్‌లో ఒకేసారి తమ కుటుంబ సభ్యులకు చెందిన 5 ఆధార్ కార్డులను యాడ్ చేసుకుని, వాటిని కూడా నిర్వహించుకునే వీలుంది. ఈ కొత్త యాప్‌లో భద్రతకు పెద్దపీట వేశారు. 'సెలెక్టివ్ షేర్' ఆప్షన్ ద్వారా ఆధార్ నంబర్ మొత్తం చెప్పకుండానే ఆఫ్‌లైన్‌లో గుర్తింపును ధ్రువీకరించుకోవచ్చు. ఈ ఫీచర్‌తో యూజర్లు తమ ఫొటో, పేరు, పుట్టిన తేదీ, చిరునామా వంటి వివరాల్లో వేటిని షేర్ చేయాలో ఎంచుకోవచ్చు. దీనివల్ల గోప్యతకు భంగం కలగకుండా గుర్తింపును ధ్రువీకరించుకోవడం సాధ్యమవుతుంది. దీంతో పాటు బయోమెట్రిక్ లాకింగ్ (వేలిముద్ర, ముఖం, కనుపాప లాక్) ఫీచర్‌తో అదనపు భద్రతను పొందవచ్చు. ఒకవేళ ఫోన్ పోయినా లేదా దొంగిలించబడినా, యాప్ నుంచి ఆటోమేటిక్‌గా లాగ్ అవుట్ అవుతుందని యూఐడీఏఐ స్పష్టం చేసింది. యూఐడీఏఐ, కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ (మీటీ) సంయుక్తంగా అభివృద్ధి చేసిన ఈ యాప్ ప్రస్తుతం 13 భారతీయ భాషల్లో అందుబాటులో ఉంది.

**యాప్ డౌన్‌లోడ్, వెరిఫికేషన్ ఎలా చేసుకోవాలంటే..!**

పౌరులు ఈ యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇన్‌స్టాల్ చేశాక, గుర్తింపు ధ్రువీకరణ పూర్తి చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం రెండు రకాల ఆఫ్‌లైన్ వెరిఫికేషన్ పద్ధతులు ఉన్నాయి. పాస్‌వర్డ్ ప్రొటెక్టెడ్ ఆధార్ ఫైల్ ద్వారా అవసరమైన సమాచారాన్ని మాత్రమే పంచుకోవడం ఒక విధానం కాగా, యాప్‌లోని క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయడం మరో విధానం. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత వినియోగదారులు ఆధార్ సంబంధిత సేవలను సులభంగా, సురక్షితంగా పొందవచ్చు.

# గ్రూప్-2 తుది ఎంపిక జాబితా విడుదల

**అమరావతి,జనవరి 28 ప్రజావినికిడి**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-2 తుది ఎంపిక జాబితాను విడుదల చేసింది. కొంతకాలంగా ఫలితాల కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్న అభ్యర్థుల నిరీక్షణకు తెరపడింది. మొత్తం 905 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయగా, ప్రస్తుతానికి 891 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్లు ఏపీపీఎస్సీ ప్రకటించింది.

అయితే, ఈ 891 పోస్టుల్లో 25 పోస్టుల ఫలితాలు హైకోర్టు తీర్పునకు లోబడి ఉంటాయని, హారిజంటల్ రిజర్వేషన్ల కారణంగా వీటిలో మార్పులు జరిగే అవకాశం ఉందని కమిషన్ స్పష్టం చేసింది. మిగిలిన 866 పోస్టుల ఎంపికలో ఎలాంటి మార్పు ఉండబోదని తెలిపింది. హైకోర్టు ఆదేశాల మేరకు క్రీడా కోటాకు చెందిన రెండు పోస్టులను (న్యాయశాఖ ఏఎస్‌వో, ఎక్సైజ్ ఎస్ఐ) పక్కనపెట్టారు.

# వికసిత్ భారత్‌కు 2026 పునాది

## : రాష్ట్రపతి ముర్ము -పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం

**ఢిల్లీ జనవరి 28 ప్రజావినికిడి**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఈ నెల 29న (గురువారం) ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు. కాగా, సమావేశాలకు ముందు మంగళవారం రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

# మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి అమిత్ షా

(మొదటి పేజీ తరువాయి)

మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫిబ్రవరి 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన, ఈ నెలాఖరున స్వదేశానికి రానున్నారు. ఆ తర్వాత మున్సిపల్ ఎన్నికల కోసం ప్రచారం చేస్తారు. ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాలగూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో ముఖ్యమంత్రి పర్యటిస్తారు.

ఇదిలా ఉండగా, మున్సిపల్ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా మొదటి రోజు 890 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది బీజేపీ అభ్యర్థులు ఉన్నారు.

# సీఎంకు పాలన చేతగాక.. తప్పించుకునే యత్నం!

(మొదటి పేజీ తరువాయి)

బీఆర్ఎస్ లో చేరారు. కేటీఆర్ ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం తెచ్చిన ప్రతి పైసా అప్పును సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకే వినియోగించిందని గుర్తుచేశారు. కానీ, రేవంత్‌రెడ్డి రెండేళ్లలో తెచ్చిన రూ.2.50 లక్షల కోట్ల అప్పుతో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా చేపట్టలేదన్నారు. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ సర్కారు పాలనకు వ్యతిరేకంగా అందరూ కలిసికట్టుగా పోరాడాలని, రాబోయే మునిసిపల్ ఎన్నికల్లో గొప్ప విజయం సాధించాలని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రమేశ్ గతంలో వర్ధన్నపేట నియోజకవర్గాన్ని అద్భుతంగా అభివృద్ధి చేశారని, దాదాపు లక్ష ఓట్ల మెజారిటీతో గెలిచిన ఆయన 16 ఓట్ల తేడాతో ఓడిపోవడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. పార్టీలో అందరినీ కలుపుకొని ముందుకెళ్లి, మునిసిపల్ ఎన్నికల్లో అద్భుతమైన విజయం సాధించాలని రమేశ్‌ను కోరారు


# మేడారం.. జనసంద్రం

(మొదటి పేజీ తరువాయి)

సమ్మక్క రాక కోసం భక్తులు పెద్దఎత్తున తరలివస్తున్నారు. కన్నెపల్లిలోని సారలమ్మ గుడి వద్ద ఆదివాసీ యువతులు నీటితో కడిగి ముగ్గులు వేసి ప్రత్యేక పూజలు జరిపారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర, ఐటిడిఎ పీవో చిత్రా మిశ్రా, అధికారులు ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ప్రధాన పూజారి కాక సారయ్య సారలమ్మను తీసుకొని వస్తుండగా, దారికి అడ్డంగా నినాదాలు చేస్తూ.. పొర్లు దండాలు చేస్తూ స్వాగతం పలికారు. సారలమ్మను తీసు కొస్తున్న వడ్డె కాక సారయ్య గద్దెలకు చేరుకోవడానికి పోలీసు అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ములుగు డీఎస్పీ రవీందర్ నాయకత్వంలో రోప్ పార్టీని ఏర్పాటు చేసి వడ్డెలు సురక్షితం గా గద్దెల వద్దకు రావడానికి కీలకంగా మారారు. ఆదివాసీ సంఘాల వాలంటీర్లు, తుడుందెబ్బ కార్యకర్తలు వడ్డెలకు రక్షణ కవచంగా నిలిచి కన్నెపల్లి నుంచి 3 కిలోమీటర్ల దూరంలోని మేడారం గద్దెల వరకు ముందుకు సాగారు. ప్రధాన పూజారి కాక సారయ్య, ఇతర పూజారులు సారలమ్మను గద్దెపైకి ప్రతిష్ఠించిన అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర, అధికారులు పూజలు నిర్వహించారు.

# ఎయిర్‌పోర్ట్‌లను 350కి పెంచడమే లక్ష్యం

**భారత్ గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మారాలి**
**తయారీలో స్వయం సమృద్ధి సాధిస్తాం**
**: కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడ**
**-ఘనంగా వింగ్స్ ఇండియా ప్రదర్శన ప్రారంభం**



**జనవరి 28 ప్రజావినికిడి**

ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద దేశీయ విమానయాన మార్కెట్‌గా భారత్ అవతరించిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన పౌర విమానయాన ప్రదర్శన 'వింగ్స్ ఇండియా 2026'ను మంత్రి రామ్మోహన్ నాయుడు బుధవారం లాంచనంగా ప్రారంభించారు. ఎయిర్ ఇండియాకు చెందిన బోయింగ్ 787-9 విమానాన్ని ఆవిష్కరించారు. జనవరి 31 వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో అత్యాధునిక సాంకేతికతలు, ఎయిర్ షోలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా మంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్వహిస్తున్న ఈ నాలుగో ఎడిషన్ భారత విమానయాన శక్తిని ప్రపంచానికి చాటుతుందని తెలిపారు.

దేశంలో విమానాశ్రయాల సంఖ్యను 350కి పెంచడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. భారత్‌ను గ్లోబల్ ఏవియేషన్ హబ్‌గా మారుస్తామని ప్రకటించారు. రాబోయే పదేండ్లలో భారతదేశాన్ని విమాన తయారీ రంగంలో స్వయంసమృద్ధిగా తీర్చిదిద్దాలని నిర్దేశించుకుందన్నారు. మరో 10 నుంచి 12 ఏండ్లలో పౌర విమానయాన రంగంలో భారత్ ప్రపంచానికే ఎగుమతిదారుగా ఎదిగే అవకాశం ఉందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విమానాల డెలివరీలో ప్రస్తుతం ఎదురవుతున్న అడ్డంకులు తొలగి, కొత్త విమానాల రాకతో దేశీయ విమానయాన రంగానికి భారీ మద్దతు లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు.

గతంలో విమాన ప్రయాణం ఒక విలాసంగా ఉండేదని ఇప్పుడది సామాన్యుడికి గౌరవప్రదమైన అవసరంగా మారిందన్నారు. ఉడాన్ పథకం ద్వారా మారుమూల ప్రాంతాలకు విమాన సేవలను విస్తరించడమే కాకుండా, ప్రతి 45 రోజులకు ఒక కొత్త విమానాశ్రయం నిర్మితమయ్యేలా వేగంగా మౌలిక సదుపాయాలను పెంచుతున్నామని వెల్లడించారు. భారత్‌ను కేవలం విమానాల వినియోగదారుగానే కాకుండా, విమాన విడిభాగాలు, విమానాల తయారీ కేంద్రంగా తీర్చిదిద్దడమే తమ అసలు లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. రాబోయే 20 ఏండ్లలో వేలాది కొత్త విమానాల అవసరం ఉంటుందని, ఆ దిశగా విమానాల నిర్వహణ, లీజింగ్, నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్టు తెలిపారు. ముఖ్యంగా విమానయాన రంగంలో మహిళా పైలట్ల సంఖ్యను 15 శాతం నుంచి 25 శాతానికి పెంచుతామన్నారు.

**20కి పైగా దేశాలు..**

నాలుగు రోజుల పాటు జరిగే ఈ మెగా ఈవెంట్‌లో 20కి పైగా దేశాల నుండి సుమారు 3,000 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ ప్రదర్శనలో భాగంగా ఎయిర్ షోలు, అత్యాధునిక విమానాల ప్రదర్శనలు, సిఇఒ రౌండ్ టేబుల్ సమావేశాలతో పాటు నిరుద్యోగ యువత కోసం ప్రత్యేకంగా ఏవియేషన్ జాబ్ ఫెయిర్‌ను కూడా నిర్వహిస్తున్నారు. జనవరి 30, 31 తేదిల్లో సాధారణ సందర్శకులను అనుమతించనున్నారు. దీనికి డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది.

**అలరించిన విన్యాసాలు..**

భారత వైమానిక దళానికి చెందిన సూర్య కిరణ్ ఏరోబాటిక్ టీమ్, బ్రిటన్‌కు చెందిన మార్క్ జెఫరీస్ బృందం అద్భుతమైన విన్యాసాలతో హైదరాబాద్ ఆకాశాన్ని రంగులమయం చేశాయి. ఎయిర్‌షో నిర్వహించే ప్రతీ రోజు నిర్వహించే ఈ విన్యాసాలు చూపరులను మంత్రముగ్దులను చేస్తున్నాయి.

# నామినేషన్లు ఘురూ

(మొదటి పేజీ తరువాయి)

సమస్యతో ఇబ్బంది పడుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అధికార కాంగ్రెస్‌పార్టీకి అభ్యర్థుల ఎంపిక కత్తిమీద సాములా మారింది. ఆపార్టీని ముందుండి నడిపిస్తున్న ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో చదువుకోవడానికి వెళ్లారు. దావోస్ వాణిజ్య సదస్సుకు వెళ్లిన ఆయన అటునుంచి అటే అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీలో విద్యార్థిగా మారి చదువుకుంటున్నారు.

పుర పోరులో నామినేషన్ల దాఖలుకు ఈనెల 30 తుది గడువు. సీఎం రేవంత్‌రెడ్డి ఫిబ్రవరి2వ తేదీ రాష్ట్రానికి వస్తారు. ఈ దశలో అభ్యర్థుల ఎంపికపై పీసీసీ కసరత్తు చేస్తున్నది. జిల్లా ఇంచార్జి మంత్రులు ఆశావహులతో చర్చలు జరుపుతున్నారు. కీలకమైన మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో లేకపోవడం రాజకీయంగా ఆసక్తిని రేకెత్తిస్తుంది. అసెంబ్లీ ఉప ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికలు, పంచాయతీ ఎన్నికల్లో బాధ్యతలు నెత్తికెత్తుకున్న ఆయన మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ దూరాన్ని ఎందుకు పాటిస్తున్నారనే విషయం చర్చనీయాంశంగా మారింది. కాంగ్రెస్‌పార్టీలో సీఎం రేవంత్‌రెడ్డి ఏకఛత్రాధిపత్యం పెరిగిందనే విమర్శకుల మాటలకు చెక్‌పెట్టేందుకు పురపోరులో ఆయన తన జోక్యాన్ని స్వచ్ఛందంగా తగ్గించు కుంటున్నారనే ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ఎన్నికల్లో అధికారపార్టీకి ఆశించిన ఫలితాలు రాకుంటే రేవంత్‌రెడ్డి చరిష్మా తగ్గిందనే ప్రచారం జరిగే అవకాశాలు లేకపోలేదు. ఆయన దావోస్, అమెరికా వెళ్తూ ప్రతిపక్ష బీఆర్ఎస్‌పార్టీకి కంటిమీద కునుకు లేకుండా ప్లాన్ చేసి వెళ్లారు. అసెంబ్లీలో ఆపార్టీ ఉపనేత టీ హరీశ్‌రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు, మాజీ ఎంపీ సంతోశ్‌రావు సహా ఒకరి తర్వాత మరొకరిని 'సిట్' విచారణకు పిలుస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీకి అదే పెద్ద టాస్క్‌గా మారింది. మున్సిపల్ ఎన్నికలపై దృష్టి సారించే పరిస్థితులు లేకుండా చేశారనే ప్రచారం జరుగుతున్నది. ఇక బీజేపీ పరిస్థితి ముందునుయ్యి, వెనుక గొయ్యి లెక్క తయారైంది. ఆపార్టీలో ఆశావహుల సంఖ్య పెరిగి, అంతర్గత కలహాలకు దారితీస్తున్నది. అనేక మున్సిపాల్టీల్లో స్థానిక ఎంపీలు జోక్యం చేసుకొని, తాము సిఫార్సు చేసిన వారికే పార్టీ టిక్కెట్ ఇవ్వాలని ప్రతిపాదనలు చేస్తున్నారు. దీనితో క్షేత్రస్థాయిలో ఆధిపత్యపోరు పీక్ స్టేజికి చేరింది. ఆపార్టీ కూడా ఇప్పటి వరకు తమ అభ్యర్థుల్ని ప్రకటించలేదు. నామినేషన్ల దాఖలుకు ఇక రెండ్రోజుల మాత్రమే గడువు ఉండటంతో అన్ని పార్టీలు హడావిడిలోనే ఉన్నాయి.

ఆశావహుల ప్రదక్షిణాలు

పుర పోరులో బరిలోకి దిగేందుకు ఆశావహులంతా ఆయా పార్టీల నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. వాట్సప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో తామే ఫలానా పార్టీ అభ్యర్థులమని స్వీయ ప్రచారం చేసుకుంటున్నారు. ఆయాపార్టీల అగ్రనేతలతో దిగిన ఫోటోలను పోస్ట్ చేస్తున్నారు. ఓటర్ల జాబితాలను కులాలవారీగా వర్గీకరించి విశ్లేషిస్తున్నారు. గెలుపోటములపై అంచనాలు వేస్తున్నారు. ఎన్నికల్లో ప్రభావం చూపే వ్యక్తులు, వివిధ వర్గాల ప్రతినిధులను కలుస్తూ బిజీగా గడుపుతున్నారు.

# మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ దుర్మరణం

(మొదటి పేజీ తరువాయి)

ఆ తర్వాత 8.45 గంటలకు రాడార్ నుంచి అదృశ్యమైంది. దట్టంగా మంచు కమ్ముకోవడంతో రన్‌వే సమీపంలో వెలుతురు తక్కువగా ఉన్నదని పైలట్ తొలుత సమాచారం ఇచ్చాడు. బారామతి విమానాశ్రయంలో విమానాన్ని దింపేందుకు పైలట్ ప్రయత్నించగా అది కూలిపోయి మంటల్లో చిక్కుకుంది. నాలుగైదు పేలుడు శబ్దాలు వినిపించాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా ప్రమాద వార్త తెలియగానే ఎన్సీపీ (శరద్ పవార్) ఎంపీ సుప్రియా సూలే, అజిత్ సతీమణి సునేత్ర, కుమారుడు పార్థ్ భౌతికకాయాన్ని తరలించిన ఆస్పత్రికి వెళ్లారు.

**నేడు అంత్యక్రియలు**

విమాన ప్రమాదంలో అజిత్ పవార్ చనిపోయిన విషయాన్ని పౌర విమానయాన శాఖ డైరెక్టర్ జనరల్ (డీజీసీఏ) ధృవీకరించింది. విమానంలో ఇద్దరు వ్యక్తులు (ఒక పీఎస్ఓ, ఒక అటెండెంట్), ఇద్దరు విమాన సిబ్బంది (పైలట్, ఫస్ట్ ఆఫీసర్) ఉన్నారని తెలిపింది. విమాన ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) బృందం విచారణ జరుపుతోంది. కాగా విమాన ప్రమాదంలో మరణించిన అజిత్ పవార్ భౌతికకాయానికి గురువారం ఉదయం 11 గంటలకు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతారని తెలుస్తోంది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు కూడా వస్తారని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలిపింది. అజిత్ పవార్ మృతికి సంతాప సూచకంగా మహారాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 30వ తేదీ వరకూ మూడు రోజుల సంతాప దినాలు ప్రకటించింది. ఈ సమయంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని అవనతం చేస్తారు. అధికారిక కార్యక్రమాలను నిర్వహించరు.

కేంద్ర మంత్రి ఏమన్నారంటేడ.

ప్రమాద సమయంలో బారామతి విమానాశ్రయంలో వెలుతురు తక్కువగా ఉన్నదని పైలట్ సమాచారం ఇచ్చారని, రన్‌వే కనిపించడం లేదని చెప్పారని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. విమానం గాలిలో కొంతసేపు చక్కర్లు కొట్టిందని, ఆ తర్వాత రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించినప్పుడు రన్‌వే కన్పిస్తుందా అని ఏటీసీ అడిగిందని, పైలట్ సానుకూలంగా స్పందించడంతో అనుమతి ఇచ్చిందని వివరించారు. అయితే ఆ వెంటనే విమానం కూలిపోయిందని అన్నారు. సమగ్ర దర్యాప్తు కోసం డీజీసీఏ, ఏఏఐబీ బృందాలు ఇప్పటికే పూనే చేరుకున్నాయని చెప్పారు. కాగా తాము ఆపదలో ఉన్నామని తెలియజేసే మేడే కాల్స్ ఏమీ పైలట్ల నుంచి రాలేదని డీసీసీఏ అధికారులు తెలిపారు.

**పలువురి సంతాపం**

అజిత్ పవార్ మృతిపై పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతిని, విచారాన్ని వ్యక్తం చేసి సంతాపాన్ని ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధికి అజిత్ ఎంతో కృషి చేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. ఈ సమయంలో తన ఆలోచనలు ఆయన కుటుంబంతోనే ఉంటాయని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. అట్టడుగు స్థానం నుంచి ఉన్నత స్థానానికి ఎదిగిన ప్రజా నాయకుడిగా అజిత్ పవార్ ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉండిపోతారని అన్నారు. మృతుల కుటుంబాలకు ధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సహా పలువురు కేంద్ర మంత్రులు, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలు పార్టీల నేతలు అజిత్ పవార్ మృతికి సంతాపం తెలియజేశారు. ప్రమాద ఘటనపై మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవీస్, ఉప ముఖ్యమంత్రి షిండే, పలువురు రాష్ట్ర నేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంపై విచారణ జరుపుతామని ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తెలిపారు.

## సాంకేతిక సమస్యలు లేవు

**: వీఎస్ఆర్ వెంచర్స్ వివరణ**

ప్రమాదానికి గురైన విమానంలో సాంకేతిక సమస్యలేవీ తలెత్తలేదని వీఎస్ఆర్ వెంచర్స్ సంస్థ యజమాని వీకే సింగ్ తెలిపారు. విమానాల ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు పరీక్షిస్తామని ఆయన చెప్పారు. విమానాన్ని నడిపిన పైలట్లు అనుభవజ్ఞులని అంటూ ఇన్ కమాండ్‌గా కెప్టెన్ సుమిత్ కపూర్‌కు 16 వేల గంటలు, కో పైలట్ కెప్టెన్ శాంభవి పాఠక్‌కు 1500 గంటల అనుభవం ఉన్నదని వివరించారు.

**'మీ విశ్వసనీయ ప్రభుత్వం' : అజిత్ చివరి మాటలు**

ప్రమాదానికి గురవడానికి ముందు చివరిసారిగా అజిత్ పవార్ సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ఇటీవల రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాలను ఆయన ఆ పోస్టులో వివరించారు. 'మీ విశ్వసనీయ ప్రభుత్వం' పలు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకున్నదని తెలిపారు.

**కుట్ర లేదు : శరద్ పవార్**

అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం కేవలం ఒక ప్రమాదమేనని, అందులో ఎలాంటి కుట్ర లేదని, ఈ ఘటనను రాజకీయాల్లోకి లాగవద్దని ఎన్‌సిపినేత శరద్ పవార్ స్పష్టం చేశారు. ఆయన మృతి మహారాష్ట్రకు పెద్ద షాక్ అని వ్యాఖ్యానించారు.

# సెంట్రింగ్ కార్మికులను ప్రభుత్వం గుర్తించాలి




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** ఎండనకా, వాననకా, చలిలోనూ కష్టపడి పనిచేస్తున్న సెంట్రింగ్ కాంట్రాక్టర్లు, కార్మికులను ప్రభుత్వం గుర్తించాలని గ్రేటర్ హైదరాబాద్ సెంట్రింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. రాష్ట్ర సచివాలయంతో పాటు అనేక కీలక కట్టడాల నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన తమకు ఇప్పటి వరకు సరైన గుర్తింపు లభించలేదని అసోసియేషన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరారు. బుధవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి.కృష్ణ,చైర్మన్ ఎస్.పరుశురాం రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం.డీ.చాంద్ పాషా మాట్లాడారు. గత పదేళ్లుగా సెంట్రింగ్ రేట్లు పెంచకపోవడం వల్ల కాంట్రాక్టర్లు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.తాపీ మేస్త్రీల ద్వారా సెంట్రింగ్ పనులు అప్పగించడం వల్ల కాంట్రాక్టర్లు తీవ్రంగా నష్టపోతున్నారనిఅందుకే 'తాపీ మేస్త్రీకి హఠావో-సెంట్రింగ్ కాంట్రాక్టర్లకు బచావో' అనే నినాదంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. సెంట్రింగ్ మెటీరియల్స్ తొలగించిన అనంతరమే ప్రభుత్వం కూల్చివేత చర్యలు చేపట్టాలని, భవన నిర్మాణ కార్మికులకు కార్మిక శాఖ ప్రత్యేక గుర్తింపు కార్డులు జారీ చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే 50 సంవత్సరాలు నిండిన కార్మికులకు పెన్షన్,ఇఎస్ఐ సదుపాయం, బీమా కల్పించడంతో పాటు కార్మికుడు మృతి చెందితే కుటుంబాన్ని ఆదుకునే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి సీ.విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్.శ్రీనివాస్ రెడ్డి,సంయుక్త కార్య దర్శులు ఆకుల ప్రవీణ్, జి.కనకరాజు గౌడ్, మహమ్మద్ అహ్మద్,మిర్జా చౌకత్ బేగ్, టి.పాల్గునరావ్, దుత్యాంగధర రావు 70 జోన్ ల కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఐఐఎంహెచ్‌లో పరంపర వైద్య ప్రతినిధులకు అపూర్వ స్వాగతం

### దేశవ్యాప్త ఆయుర్వేద అధికారుల సమక్షంలో సంఘం నేతలకు గుర్తింపు -కరతాల ధ్వనులతో అభినందించిన శాస్త్రవేత్తలు..

### అరుదైన గ్రంథాలయం సందర్శన - ఫిబ్రవరి 1న జరిగే వనమూలికా సదస్సుకు ఎన్ఐఐఎంహెచ్ ప్రతినిధులకు ఆహ్వానం..







**ప్రజావినికిడి,(హైదరాబాద్):** భారతీయ వైద్య విజ్ఞానాన్ని భద్రపరుస్తున్న కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక సంస్థ 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్' (ఎన్ఐఐఎంహెచ్) వేదికగా బుధవారం ఒక అరుదైన సన్నివేశం ఆవిష్కృతమైంది.ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణ స్వామి, ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎం.డి రఫీయుద్దీన్ తమ బృందంతో కలిసి గడ్డిఅన్నారంలోని ఎన్ఐఐఎంహెచ్ కార్యాలయాన్ని సందర్శించారు.దేశవ్యాప్త అధికారుల సమక్షంలో ప్రత్యేక గుర్తింపు ఈ సందర్శన సమయంలో ఎన్ఐఐఎంహెచ్‌లో దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఆయుర్వేద అధికారులు, పరిశోధకుల ప్రత్యేక సమావేశం జరుగుతోంది. ఈ సందర్భంగా సంస్థ ఉన్నతాధికారులు సింహాచలం లక్ష్మణ స్వామిని,ఎండి రఫీయుద్దీన్‌ను సభకు పరిచయం చేశారు. క్షేత్రస్థాయిలో అరుదైన మొక్కలను రక్షిస్తూ, పరంపర వైద్యాన్ని ప్రజలకు అందిస్తున్న ఈ రెండు సంఘాల కృషిని అధికారులు ప్రత్యేకంగా వివరించారు. దీనికి స్పందించిన దేశవ్యాప్త ఆయుర్వేద అధికారులు, శాస్త్రవేత్తలు కరతాల ధ్వనులతో (చప్పట్లతో) ఇరువురు నేతలకు



ఘనంగా స్వాగతం పలికి అభినందించారు.ఆధునిక వైద్యానికి సాంప్రదాయ వైద్యం తోడైతే అద్భుతాలే..సంప్రదాయ వైద్యం, ఆధునిక పరిశోధన ఒకే వేదికపై కలిసిన ఈ దృశ్యం చూపరులను ఆకట్టుకుంది.అపురూప గ్రంథాలయ సందర్శన అనంతరం ఎన్ఐఐఎంహెచ్‌లోని ప్రసిద్ధ గ్రంథాలయాన్ని ప్రతినిధి బృందం సందర్శించింది. ఆయుర్వేద చరిత్రకు సాక్ష్యంగా నిలిచే అపారమైన గ్రంథాలను, అరుదైన వైద్య పుస్తకాలను అక్కడ భద్రపరిచిన తీరును వారు పరిశీలించారు. భారతీయ వైద్య వారసత్వానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) గుర్తింపు తెచ్చేలా ఎన్ఐఐఎంహెచ్ చేస్తున్న కృషి అనన్య సామాన్యమని, ఇక్కడి వనరులు ఆయుర్వేద రంగానికి వెలకట్టలేని సంపద అని సింహాచలం లక్ష్మణ స్వామి కొనియాడారు.హెర్బల్ గార్డెన్ సదస్సుకు ఆహ్వానం వచ్చే ఆదివారం, ఫిబ్రవరి 1, 2026న నగర శివార్లలోని హెర్బల్ గార్డెన్‌లో నిర్వహించతలపెట్టిన 'ఆయుర్వేద వనమూలికా అవగాహన సదస్సు'కు ఎన్ఐఐఎంహెచ్ శాస్త్రవేత్తలను, అధికారులను ముఖ్య అతిథులుగా హాజరుకావాలని కోరుతూ, సంఘం నాయకులు అధికారికంగా ఆహ్వానించారు. పరంపరవైద్యుల అనుభవానికి, సంస్థ శాస్త్రీయత తోడైతే అద్భుతాలు సాధించవచ్చని, తమ సదస్సుకు వచ్చి మార్గనిర్దేశం చేయాలని వారు కోరారు.దీనికి అధికారులు సానుకూలంగా స్పందించారు.కొత్త అధ్యాయానికి నాంది.ఈ భేటీ అనంతరం నాయకులు మాట్లాడుతూ ఎన్ఐఐఎంహెచ్ వంటి ఉన్నత స్థాయి పరిశోధన సంస్థ తమ పనిని గుర్తించి గౌరవించడం పరంపర వైద్యులందరికీ దక్కిన గౌరవమని పేర్కొన్నారు. వైద్య చరిత్రను కాపాడటంలో, పరిశోధనల్లో తమ వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రెండు సంఘాల కార్యవర్గ సభ్యులు,వైద్యులు, ఎన్ఐఐఎంహెచ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేయాలి.

### యాజమాన్యాలు సహకరించాలి. -ఎం.చంద్రశేఖర్ సిఐటియు జిల్లా నాయకులు.



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** బాచుపల్లి పారిశ్రామిక ప్రాంతంలో పరిశ్రమలలో బాచుపల్లి క్లస్టర్ సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె నోటీసులు ఇవ్వడం జరిగింది.కేంద్ర బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులకు నష్టం చేసే 4లేబర్ కోడ్ ల రద్దు కై జరగబోయే దేశభక్తి యుత సార్వత్రిక సమ్మె ను జయప్రదం చేద్దాం అని సిఐటియు పిలుపునిచ్చిందిఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం చంద్రశేఖర్ మాట్లాడుతూ, విబి రామ్ జీ చట్టం,జాతీయ విత్తన,విద్యుత్ సవరణ బిల్లు ల రద్దు కై సమ్మె ను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు నిచ్చారు.కార్మికులను కట్టు బానిసలుగా చేసే 4లేబర్ కోడ్ లలో వేతనాల కోడ్ 2019 ప్రకారం పారిశ్రామిక వేత్తలు కనీస వేతనాలు ఇవ్వకుండా,

పరిశ్రమల యాజమాన్యాలు తక్కువ వేతనాలతో పనులు చేయించుకోవడానికి వెసులు బాటు కల్పిస్తున్నారన్నారు.ఇప్పటికే కనీస వేతనాలు కూడా లభించక కార్మికులు వేతనాల కొరకు ఆందోళనలు, పోరాటాలు చేస్తున్నారన్నారు.పారిశ్రామిక సంబంధాల కోడ్ కార్మికులు ట్రేడ్ యూనియన్లు పెట్టుకోకుండా ఆంక్షలు పెట్టడం,కార్మికులు ఐక్యంగా పోరాడి డిమాండ్లు సాధించుకునే అవకాశంలేకుండా హక్కులను పరిరక్షించుకునే అవకాశం లేకుండా చేసే ప్రయత్నంలో భాగమే అన్నారు.సామాజిక భద్రత కోడ్ 2020, సంఘటితరంగా కార్మికులకు ఏ రకమైన కార్మిక చట్టాలుఅమలు కాకుండా అసంఘటిత రంగకార్మికులుగామార్చే విధానం అని అన్నారు.అసంఘటిత కార్మికులద్వారానే కార్పొరేట్ లాభాలు సంపాదించడం కోసం వెసులుబాటు కల్పించారన్నారు.వృత్తి రక్షణ, ఆరోగ్యం,పని పరిస్థితుల కోడ్, కార్మికులు గతంలో 100 మంది కార్మికులు పని చేసే పరిశ్రమను మూసివేయాలంటే ప్రభుత్వ అనుమతి తప్పనిసరిగా ఉండేదన్నారు.మార్చిన కోడ్ల వల్ల ఆ సంఖ్యను 300లకు పెంచారు.300 లోపు కార్మికులు పని చేసే కంపెనీపై ప్రభుత్వానికి ఎలాంటి బాధ్యత ఉండదన్నారు. యాజమాని ఫ్యాక్టరీని లాకౌట్ చెయ్యడం,లే అఫ్ చెయ్యడం, సరైన రక్షణ సౌకర్యాలు లేకపోయినా ప్రభుత్వాలు పట్టించుకునే అవసరం లేకుండా ఈ చట్టాల్లో పొందుపరిచారన్నారు వికసిత్ భారత్- జిరామ్ జి"చట్టాన్ని రద్దు చేయాలనీ,వామపక్షాల పోరాట ఫలితంగా 2005లో "మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి గ్యారంటీ చట్టం -2005"అమలు చేయాలన్నారు. వెంటనే కార్మికులకు, ప్రజలకు నష్టం చేసే నూతన చట్టాలను రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు పవన్,యాదగిరి,అంజి తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలు అయ్యాకే ఎన్నికలు నిర్వహించాలి..

### -ఎంపీ ఆర్ కృష్ణయ్య డిమాండ్..



**ప్రజావినికిడి, (ఆబిడ్స్) :** రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యాకే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ బీసీ జాక్ చైర్మన్. రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో 15 బీసీ సంఘాల సమావేశం జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపీ ఆర్.కృష్ణయ్య విచ్చేసి మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ పై కోర్ట్ లో కేసు పెండింగ్ లో ఉన్నప్పటికీ మున్సిపల్ ఎన్నికలను ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో 34 శాతం అమలు చేసి,ఇప్పుడు దాన్ని 28 శాతానికి తగ్గించడం బీసీలను రాజకీయంగా అణచివేయడమేనని విమర్శించారు. కోర్టు తీర్పు రాకముందే ఎన్నికలు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని, అనేకనిరసనలు, దీక్షలు చేసినప్పటికీ సీఎం స్పందించకపోవడం బాధాకరమన్నారు.ప్రభుత్వ వైఖరి మారకపోతే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు. ఈసమావేశంలో బీసీ సంఘం నేతలు జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం, బీసీ వర్కింగ్ ప్రసిడెంట్ నీలా వెంకటేష్,బీసీ సంఘం అధ్యక్షులు రాజేందర్,బీసీ విద్యార్థి ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య, విద్యా సంఘం అధ్యక్షులు పగిడి సతీష్, బీసీ మహిళా అధ్యక్షురాలు అనురాధ గౌడ్, రాందేవ్ మోదీ, రాజు నేత,శివ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ సమయంలో నాణ్యత పరిమాణాలు పాటించాలి.

### - కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్ కాలనీలో 64.00 లక్షల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న సిసి రోడ్ పనులను బుధవారంరోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యత పరిమాణాలు పాటించాలని, లెవెల్స్ సరిచూసుకుంటూ రోడ్డు నిర్మాణం చేపట్టాలని మరియు కాలనీవాసులకు ఇబ్బందులు కలగకుండా వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు శ్రీధర్, సుధీర్ పార్టీ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం సూపర్వైజర్ శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.



# కళాకారులకు ప్రభుత్వ ప్రోత్సాహం మరువలేనిది

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు ధన్యవాదాలు


### ఎమ్మెల్యేను సన్మానించి కృతజ్ఞతలు తెలిపిన నటుడు టార్జాన్



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**నియోజకవర్గ ప్రాంత కళాకారుల ఉన్నతి కోసం కృషి చేస్తూ వారి సౌజన్యం కోసం ఆడిటోరియం నిర్మాణానికి ప్రభుత్వం ద్వారాసుమారు నాలుగున్నర కోట్ల రూపాయలు మంజూరు. చేయించడం శుభ పరిణామం టాలీవుడ్ ప్రముఖ సినీ నటుడు టార్జాన్ (లక్ష్మీనారాయణ) అన్నారు. షాద్ నగర్ నూతన ఆడిటోరియం నిర్మాణం కోసం ప్రభుత్వం ద్వారా ఎమ్మెల్యే శంకర్ 4.38 కోట్ల రూపాయలు మంజూరు చేయడం పట్ల నటుడు టార్జాన్ ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలుసుకున్నారునందిగామ మండలం అప్పారెడ్డి గూడ గ్రామంలో జరిగిన ఒక కార్యక్రమంలో టార్జాన్ ఎమ్మెల్యేను కలుసుకొని శాలువాతో సత్కరించి ఓ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ కృషికి ఆయన కళాకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కళాకారులను అర్థం చేసుకొని వారి మనోభావాలకు అనుగుణంగా అర్ధంతరంగా ఆగిపోయిన కళాక్షేత్రాన్ని తిరిగి రూపుదిద్దుకునేలా చేసిన కృషి అని నిర్వచనం ఏమని అభినందించారు.కళాకారుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఎమ్మెల్యే శంకర్ వెంట ఉంటాయని భగవంతుడి దయవల్ల మంచి ఆరోగ్యం సుపరిపాలన అందే విధంగా ఆయన ఆకాంక్షించారు.కళాకారులకు అండగా ఉంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# పక్షులు ప్రకృతికి ఆభరణం వాటిని రక్షించడం మన బాధ్యత..

**రేగళ్ల ప్రతీష్ రెడ్డి..**





**ప్రజావినికిడి,(నాగోల్):**నాగోల్ ఆర్టీఏ కార్యాలయం లో చైనా మాంజా కు చిక్కుకొని ప్రాణాపాయ స్థితిలో ఉన్న గద్దని చూసి చలించిపోయిన కానిస్టేబుల్ రేగళ్ల ప్రతీష్ రెడ్డి తన తోటి వారితో కలిసి వెంటనే గద్దని చెట్టుకొమ్మ నుంచి కిందకి దించి దాని రెక్కలకు ఉన్న చైనా మాంజా ని తీసివేసి నీళ్ళు తాపించి కావలిసిన సపర్యలు చేసి గద్దని రక్షించటం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఆర్టీఓ అమర్నాథ్ కానిస్టేబుల్ ప్రతీష్ రెడ్డి ని అభినందించి ఈ విషయం ఫారెస్ట్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లటం జరిగింది.

# ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం

**బీజేపీకి ఓటు వేయాలని పిలుపునిచ్చిన యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి**





**ప్రజావినికిడి,(భువనగిరి):** జిల్లాలోని ఆలేరు మున్సిపాలిటీ ఎన్నికల సన్నాహక సమావేశం పట్టణ అధ్యక్షుడు నంద గంగేష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సమావేశంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జిగా పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ,ఆలేరు మున్సిపాలిటీపై ఈసారి తప్పనిసరిగా బీజేపీ జెండా ఎగరాలని స్పష్టమైన పిలుపునిచ్చారు.ఆలేరు పట్టణ అభివృద్ధి కోసం, అవినీతిరహిత పాలన కోసం, ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం బీజేపీ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు, కార్యకర్తలకు ఆయన విజ్ఞప్తి చేశారు.కాంగ్రెస్ పాలనలో పట్టణం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఆయన విమర్శించారు.ఈ సమావేశంలోజిల్లా అధ్యక్షుడు అశోక్ గౌడ్,మున్సిపాలిటీ ఇంచార్జ్ వీరా రెడ్డి,ఆలేరు కంటెస్టెడ్ అభ్యర్థి శ్రీనివాస్,బీజేపీ సీనియర్ నాయకుడు వట్టిపల్లి శ్రీనివాస్‌తో పాటు జిల్లా మున్సిపాలిటీ నాయకులు పాల్గొన్నారు.ఆలేరు మున్సిపాలిటీలో బీజేపీ గెలుపు అనివార్యమని, కార్యకర్తలు పూర్తి స్థాయి ఎన్నికల యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి తెలిపారు.ప్రతి బూత్‌పై పట్టు సాధించి,బీజేపీ అభ్యర్థుల విజయం కోసం అంకితభావంతో పనిచేయాలని ఆయన స్పష్టం చేశారు.

# రంగారెడ్డి జిల్లా పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ ప్రక్రియ

**జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహణ**



**ప్రజావినికిడి,(రంగారెడ్డి):**రంగారెడ్డి జిల్లాలోని 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా బుధవారం పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేశారు.జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి నేతృత్వంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికల సంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లాలోని ఆరు మున్సిపాలిటీల పరిధిలో గల పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు (పీ.ఓ)సహాయ ప్రిసైడింగ్ అధికారులు (ఏ.పీ.ఓ)లను, ఇతర పోలింగ్ అధికారులు (ఓ.పీ.ఓ)లను ర్యాండమైజెషన్ ద్వారా కేటాయించారు. పోలింగ్ సిబ్బందికి ఎంపిక చేసిన వివిధ కేంద్రాలలో మాస్టర్ ట్రైనర్స్ చే పోలింగ్ నిర్వహణపై శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని పోలింగ్ విధుల కోసం నియమించబడిన సిబ్బందికి తక్షణమే ఉత్తర్వులతో అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈ ర్యాండమైజేషన్ ప్రక్రియలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్,జెడ్పీ సీఈఓ కృష్ణరెడ్డి,మ్యాన్ పవర్ మ్యానేజ్మెంట్ నోడల్ అధికారి శ్రీలక్ష్మి,పిడి హౌసింగ్‌చాంప్లా నాయక్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి పాఠశాలలే పునాది

**-ప్రొఫెసర్ హరగోపాల్**

**మొగిలిగిద్ద పాఠశాలలో స్కిల్ డవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు..**

**పరిశీలించిన రంగారెడ్డి జిల్లా డిప్యూటీ కలెక్టర్ చంద్రారెడ్డి..**




**ప్రజావినికిడి,(షాద్‌నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్,150 సంవత్సరాల చరిత్ర కలిగిన మొగిలిగిద్ద పాఠశాలలో స్కిల్ డవలప్ మెంట్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రొఫెసర్ హారాగోపాల్ తెలిపారు.ఈ సందర్భంగా బుధవారం ప్రొఫెసర్ హరగోపాల్,డిప్యూటీ కలెక్టర్ చంద్ర రెడ్డి లు కలిసి మొగిలిగిద్ద పాఠశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ ఈ నెల30వ తేదీన మొగిలిగిద్ద పాఠశాలలో స్కిల్ డవలప్మెంట్ సెంటర్ ను ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమానికి ముఖ్యా అతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క హాజరవుతున్నారని తెలిపారు. గత సంవత్సరం సీఎం రేవంత్ రెడ్డి కొందుర్గ్ మండలంలో యాంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రారంబోత్సవంలో భాగాంగా మొగిలిగిద్ద పాఠశాలకు వచ్చారని,ఇక్కడ పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవం చేశారని అన్నారు.మొగిలిగిద్ద పాఠశాలకు ఎంతో చరిత్ర ఉందని ఇక్కడ పాఠశాలలలో మర్రి చెన్నారెడ్డి, బూర్గుల రామకృష్ణ రావు తదితరులు చదివారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో సరిత, ఏసిపి లక్ష్మీనారాయణ,సిఐ విజయ్ కుమార్,తహసిల్దార్ నాగయ్య,ఎంఈఓ మనోహర్, సర్పంచ్ కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.



# స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కార్‌తో రాపోలు లింగస్వామికి ఘన సత్కారం

**జర్నలిజంఆర్‌టీఐ సేవలతో సమాజానికి వాణిగా గుర్తింపు**

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
కోతులారం కుమ్మర ముద్దుబిడ్డ కు అరుదైన గౌరవం రాపోలు లింగస్వామి ఖాతాలో మరో అరుదైన పురస్కారం
స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన జాతీయ పురస్కారాల ప్రదాన కార్యక్రమంలో జర్నలిజం, సమాచార హక్కు (ఆర్‌టీఐ), సామాజిక సేవల రంగాల్లో విశిష్ట సేవలు అందించిన రాపోలు లింగస్వామికి స్వామి వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కార్, ప్రశంస పత్రం, ఘన సన్మానంతో సత్కరించారు. సమాజం కోసం ఆయన చేసిన సేవలు అభినందనీయమని వక్తలు పేర్కొన్నారు.
జర్నలిజం, ఆర్‌టీఐ ఉద్యమాల్లో తనదైన ముద్ర వేసిన రాపోలు లింగస్వామికి వరుసగా గుర్తింపులు లభిస్తున్నాయి. క్రాంతి జ్యోతి ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలు చేస్తున్న వారిని గుర్తిస్తూ క్రాంతి జ్యోతి ఎక్స్‌లెన్స్ అవార్డు,వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డుతో పాటు ప్రశంస పత్రం అందించి అతిథుల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అలాగే భారత్ న్యూస్ ఆధ్వర్యంలో ఉత్తమ జర్నలిస్టుగా ఎంపికై అవార్డును సొంతం చేసుకోవడం మరో విశేషంగా నిలిచింది.
ఈ సందర్భంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ సమాజం మనకేం చేసింది అని ప్రశ్నించడం
కన్నా, సమాజానికి మనం ఏమి చేశామన్నదే ముఖ్యం. నిజాయితీగా సమాజం కోసం పని చేస్తే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని అన్నారు.
జర్నలిజం, ఆర్‌టీఐ కార్యకలాపాల్లో చేసిన విశిష్ట కృషికి గాను ఆయనకు తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్లో ప్రత్యేక స్థానం లభించింది. సామాజిక సేవలకు గాను టీఆర్‌వీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అవార్డుతో ఘనంగా సత్కరించారు. సామాన్య కుటుంబ నేపథ్యంతో ఎదిగి,ప్రజా సమస్యలను తన గళం ద్వారా వెలుగులోకి తీసుకువచ్చిన ఆయన, జర్నలిస్టుగా సమాజానికి వాణిగా నిలిచారు.అదే సమయంలో ఆర్‌టీఐ కార్యకర్తగా



ప్రజలకు దారి చూపుతూ, ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని నిర్వాహకులు కొనియాడారు.
డివిజన్ స్థాయి నుంచి ఆర్‌టీఐ కార్యకలాపాలను ప్రారంభించిన రాపోలు లింగస్వామి నేడు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారుసమాచార హక్కు చట్టాన్ని గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు చేస్తున్న నిరంతర కృషితో ప్రముఖ ఆర్‌టీఐ కార్యకర్తగా ప్రత్యేక గుర్తింపును సంపాదించారు. ప్రజల అవగాహన కోసం వందలాది వినతిపత్రాలు సమర్పించడం, ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా సామాన్యుడైనప్పటికీ సమాజం కోసం తన గళాన్ని బలంగా వినిపిస్తున్నారని పేర్కొన్నారు.
సామాజిక సేవలో భాగంగా పేదల బస్తీల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, మూడుసార్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ద్వారా సేవాభావాన్ని చాటుకున్నారు. బ్లూ స్టార్ ఈవెంట్ ఆధ్వర్యంలో ఐకాన్ ఆఫ్ ఇండియా2025 అవార్డు, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నటభూషణ శోభన్ బాబు టాలెంట్ సినిమా అవార్డు2026ను కూడా ఆయన అందుకున్నారు.
ఇదే క్రమంలో తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఎంపికైన వందమందిలో ఒకరిగా నిలిచి విజయవాడలో జరిగిన కార్యక్రమంలో ఎన్.వి.రమణ చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్టు అవార్డు,ప్రశంస పత్రం అందుకుని ఘన సత్కారం పొందడం మరో విశేషంగా నిలిచింది.
గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిల వరకు వరుసగా అవార్డులు అందుకుంటూ నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్న రాపోలు లింగస్వామి సేవలను ప్రజలు కొనియాడుతూన్నారు. జర్నలిజం ఆర్‌టీఐ సామాజిక సేవల సమన్వయంతో ప్రజల మన్ననలు పొందుతున్న ఆయన,నేటి తరానికి ప్రేరణగా నిలుస్తున్నారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు

**స్పీకర్‌కు దానం నాగేందర్ అఫిడవిట్**

**30న విచారణకు రావాలని స్పీకర్ నోటీసు**

**హైదరాబాద్, జనవరి 28 ప్రజావినికిడి**



తాను బీఆర్ఎస్ సభ్యత్వానికి రాజీనామా చేయలేదని, తనను సస్పెండ్ చేసినట్లుగా ఆ పార్టీ నుంచి ఎలాంటి సమాచారమూ అందలేదని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్.. స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు తెలిపారు. తాను 2024 మార్చిలో కాంగ్రెస్ నిర్వహించిన ఓ సమావేశానికి వ్యక్తిగత హోదాలో మాత్రమే వెళ్లానని, మీడియా కథనాల ఆధారంగా తాను పార్టీ మారినట్లుగా బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. ఈ మేరకు ఆదివారం స్పీకర్‌కు అఫిడవిట్ ఇచ్చారు. బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌లో లేవనెత్తిన అంశాల వారీగా అఫిడవిట్‌లో వివరణ ఇచ్చిన దానం నాగేందర్.. గతంలో కోర్టులు ఇచ్చిన తీర్పుల ప్రకారం తనపై దాఖలైన పిటిషన్‌లో చూపిన ఏ కారణమూ చెల్లబోదన్నారు. ఈ నేపథ్యంలో పిటిషన్‌ను కొట్టివేయాలని స్పీకర్‌కు విజ్ఞప్తి చేశారు. అనర్హత పిటిషన్‌లోని అంశాలపైన మాత్రమే తాను వివరణ ఇస్తున్నానని, పిటిషన్ తర్వాతి పరిణామాలను అనుబంధ సమాచారంగా అంగీకరించవద్దంటూ స్పీకర్‌ను కోరారు. దానం నాగేందర్ అఫిడవిట్‌ను పరిశీలించిన స్పీకర్ ఈ నెల 30న అనర్హత పిటిషన్‌పై విచారణకు రావాలని నోటీసులిచ్చారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ ఆ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌తోపాటు బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై 30న స్పీకర్ విచారణ చేపడుతున్నారు. ఆ రోజు ఉదయం 10.30 గంటలకు కౌశిక్ రెడ్డి పిటిషన్, మధ్యాహ్నం 12 గంటలకు మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌ను విచారణకు స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాదుల వాదనలను స్పీకర్ వింటారు.

**సుప్రీం సూచనతో విచారణ వేగిరం..**

బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లో చేరిన దానం నాగేందర్, కడియం శ్రీహరి సహా పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ ఆ పార్టీ ఎమ్మెల్యేలు విడివిడిగా పిటిషన్లు వేశారు. సుప్రీం కోర్టు సూచన మేరకు విచారణ జరిపిన స్పీకర్ ప్రసాద్‌కుమార్.. అందులో ఏడుగురు ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై తీర్పు ఇచ్చారు. వారు పార్టీ మారినట్లు ఆధారాలు లేవని ఆ పిటిషన్లను కొట్టివేశారు. మరో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పిటిషన్‌పై విచారణ పూర్తి చేసిన స్పీకర్.. నిర్ణయాన్ని ప్రకటించాల్సి ఉంది. దానం నాగేందర్, కడియం శ్రీహరిలపై దాఖలైన పిటిషన్లపై విచారణ చేపట్టాల్సి ఉంది. అయితే రెండు వారాల్లో ఈ పిటిషన్లను పరిష్కరించాలంటూ సుప్రీం కోర్టు ఇటీవల స్పీకర్‌కు సూచించడంతో.. వాటి విచారణపైనా ఆయన దృష్టి పెట్టారు. కడియం శ్రీహరి అఫిడవిట్ రూపంలో ఇప్పటికే వివరణ ఇచ్చారు.

# అమిత్ షా-పవన్ భేటీ..

## ఉప్పాడ రక్షణ గోడ ప్రాజెక్టుపై ముందడుగు!

**సీ వాల్ ప్రతిపాదనలకు కేంద్రం నుంచి సానుకూల స్పందన**

**రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులపై చర్చలు**



**ఢిల్లీ జనవరి 28 ప్రజావినికిడి**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ బుధవారం ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలతో పాటు, ప్రత్యేకించి ఉప్పాడ తీర ప్రాంత కోత నివారణపై ఈ భేటీలో ప్రధానంగా చర్చించారు. ఢిల్లీలోని అమిత్ షా నివాసంలోవి సాయంత్రం 5 గంటల సమయంలో ఈ సమావేశం జరిగింది. ఉప్పాడ ప్రాంతంలో సముద్రపు కోతను అరికట్టేందుకు శాశ్వత పరిష్కారంగా 'సీ ప్రొటెక్షన్ వాల్' (సముద్ర రక్షణ గోడ) నిర్మాణ ప్రతిపాదనపై పవన్ చర్చించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పురోగతిని ఆయన అమిత్ షాకు వివరించారు. కాకినాడ జిల్లా యంత్రాంగం ఇప్పటికే ఈ ప్రతిపాదనను జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ (చీణహీూ) టెక్నికల్ అడ్వైజరీ కమిటీకి సమర్పించింది. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రావడం పట్ల పవన్ కల్యాణ్ కృతజ్ఞతలు తెలిపారు. సుమారు రూ. 320–323 కోట్ల అంచనా వ్యయంతో ఈ రక్షణ గోడను నిర్మించనున్నారు. పవన్ కల్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గ పరిధిలోనే ఉప్పాడ ఉంది. అక్కడి ప్రజలు ఏళ్లుగా ఎదుర్కొంటున్న సముద్రపు కోత సమస్యకు కేంద్రం సహకారంతో శాశ్వత పరిష్కారం కనుగొంటానని ఆయన గతంలో హామీ ఇచ్చారు. ఆ దిశగా ఈ భేటీ ముందడుగుగా కనిపిస్తోంది. సమావేశం ఫలప్రదంగా జరిగిందని పవన్ తన సోషల్ మీడియా ఖాతాలో పేర్కొన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ పలువురు కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. ఇందులో భాగంగానే అమిత్ షాతో భేటీ అయ్యారు. రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో కూడా సమావేశమై రాష్ట్రానికి సంబంధించిన పెండింగ్ ప్రాజెక్టులు, ఇతర అభివృద్ధి పనులపై చర్చించినట్లు జనసేన వర్గాలు తెలిపాయి.

# సంక్షేమ హాస్టళ్లపై ప్రత్యేక దృష్టి

**-మంత్రులు సవిత, డోల బాలవీరాంజనేయుల స్వామి, ఫరూక్ భేటీ**



**అమరావతి జనవరి 28 ప్రజావినికిడి:** రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల అభివృద్ధిపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. మెనూ అమలు, హాస్టళ్లలో పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్య భద్రతతో పాటు సాంకేతిక విద్య పకడ్బందీగా అందించేలా చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో బుధవారం భేటీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల నిర్వహణపై చర్చించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారంతో పాటు ఆరోగ్య భద్రతతో కూడిన విద్య అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయుల స్వామి, ఎన్ఎండీ ఫరూక్ అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టళ్లు, గురుకులాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులకు గత ప్రభుత్వం పెట్టిన డైట్ బకాయిలు, కాస్మొటిక్ ఛార్జీలను కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెల్లించిందన్నారు. ముఖ్యంగా విద్యార్థుల కడుపు నింపేలా సన్నబియ్యంతో భోజనం అందిస్తున్నామన్నారు. హాస్టళ్లలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థులకు, వార్డెన్లకు, ఇతర సిబ్బందికి ఎఫ్ఆర్ఎస్ పెట్టామన్నారు. హాస్టళ్లలో రుచికరమై భోజనం తయారీకి కుక్, కమాటీ పోస్టులు భర్తీ చేశామన్నారు. త్వరలో బీసీ హాస్టళ్లలో పారిశుద్ధ్యం అమలు కోసం సిబ్బందిని నియమించనున్నామన్నారు. సాంకేతి విద్య కోసం గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీసీ కెమెరాలు, ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హాస్టళ్ల నిర్మాణాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. సీఎస్ఆర్, డీఎంఎఫ్ నిధులు కూడా అందజేస్తున్నామన్నారు. బడుగు, బలహీన వర్గాల బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాల తనిఖీకి ప్రత్యేక అధికారుల బృందాలను ఏర్పాటు చేస్తోందన్నారు. ఈ బృందాలు తరుచూ హాస్టళ్లను సందర్శించి, పనితీరు మెరుగుకు కృషి చేస్తాయని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయా సంక్షేమ శాఖాధికారులు పాల్గొన్నారు.

# పురపోరులో సింహం గుర్తుపై జాగృతి అభ్యర్థుల పోటీ

## కవితతో భేటీ అయిన ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నేతలు



**జనవరి 28 ప్రజావినికిడి**

తెలంగాణలోని పురపాలక సంఘాల్లో ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో ఇంకా రాజకీయ పార్టీగా ఏర్పడకపోవడంతో తెలంగాణ జాగృతి అభ్యర్థులు ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కు చెందిన సింహం గుర్తుపై పోటీచేయాలని నిర్ణయించుకున్నారు. ఈమేరకు బంజారాహిల్స్‌లోని ప్రధాన కార్యాలయంలో జాగృతి అధ్యక్షురాలు కవితతో ఏఐఎఫ్‌బీ పార్టీ ప్రతినిధులు భేటీ అయ్యారు. మునిసిపల్ ఎన్నికల్లో జాగృతి మద్దతుదారులు సింహం గుర్తుతో పోటీచేయాలని, ఇందుకు తమ సహకారం ఉంటుందని ఏఐఎఫ్‌బీ రాష్ట్ర అధ్యక్షుడు జావెద్ లతీఫ్, ఉపాధ్యక్షులు కె.బుచ్చిరెడ్డి, తదితరులు ప్రకటించారు. మరోవైపు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆటో డ్రైవర్లకు కల్వకుంట్ల కవిత హామీ ఇచ్చారు. వివిధ ఆటో యూనియన్‌ల నాయకులతో సమావేశమైన ఆమె.. హైదరాబాద్‌లో ఇతర జిల్లాల నుంచి వచ్చిన ఆటో డ్రైవర్లపై జరుగుతున్న దాడులు, వేధింపులపై ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఆటోడ్రైవర్లకు ఇస్తామన్న రూ.12 వేల సాయాన్ని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేస్తామని, అవసరమైతే కార్మికశాఖ మంత్రిని కలుస్తామన్నారు.

# అభ్యర్థి సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి తీసుకోవాలి.

**రిటర్నింగ్ అధికారులకు సూచించిన, జనరల్ అబ్జర్వర్ ఐఏఎస్ మయాంక్ మిట్టల్**




**ప్రజావినికిడి,(రంగారెడ్డి):** రంగారెడ్డి జిల్లాలో బుధవారం 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల (తేదీ: 28-01-2026 నుండి 30-01-2026 వరకు) ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీకి సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ మయాంక్ మిట్టల్ ఐఏఎస్,జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలనినామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని జనరల్ అబ్జర్వర్ సూచించారు.దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ, నామినేషన్ల ప్రక్రియను ఎలాంటి లోటుపాట్లు జరగకుండా చూడాలని అధికారులకు సూచించారు. నామినేషన్లు స్వీకరించే సమయంలో అభ్యర్థులు ఏఏ ధ్రువీకరణ పత్రాలు జత చేయాలో స్పష్టంగా తెలియజేయాలని,ఏమైనా సందేహాలు ఉంటే స్వంత నిర్ణయాలు తీసుకోకుండా పై అధికారులను సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని,ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ,ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించేందుకు,అన్ని రకాల చర్యలు చేపట్టామని,ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు సూచించారు. జనరల్ అబ్జర్వర్ వెంట ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి,సంబంధిత అధికారులు,తదితరులు ఉన్నారు.

# పద్మావతి సంక్షేమ సంఘంసభ్యులు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో సమావేశం




**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
వనస్థలిపురం డివిజన్ పద్మావతి కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు తమ కాలనీ సమస్యలపైన నిర్వహించిన చర్చా కార్యక్రమంలో స్థానిక ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దానిలో బాగంగా కాలనీలో అక్కడక్కడ కరెంట్ సమస్య,రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ,కుక్కల సమస్య మరియు సీసీ కెమెరాల సమస్య లాంటివి పరిష్కరించాలి అని కోరారు. ముఖ్యంగా రోడ్డు నంబర్లు 1 నుండి 3 వరకు పూర్తిగా దెబ్బతిన్నాయని నూతన రోడ్లు వేయాలని మనవి చేశారు. అలాగే ట్రాన్స్ఫార్మర్స్ మంజూరు కావడం జరిగింది అని అట్టి ట్రాన్స్ఫార్మర్స్ నిర్మాణంలో బాగంగా పక్కన ఉన్న ఇతర స్థల యజమానులు అభ్యంతరం తెలపడంతో అట్టి ట్రాన్స్ఫార్మర్స్ నిర్మాణం ఆగిపోయింది అని అన్నారు. అలాగే నూతన పార్కు నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, మీరు చెప్పిన సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలిపారు. కరెంటు సమస్య లేకుండా మరొక ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయిస్తానని,
కాలనీ కమ్యూనిటీ హాల్ విస్తరణ కోసం పక్క లేఔట్ వాళ్లని రిక్వెస్ట్ చేసి సహకరిస్తానని అన్నారు. రేడియో స్టేషన్ దగ్గర రోడ్డు మార్గానికి అలాగే రోడ్డు విస్తరణకు కూడా సహకరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ట్రాఫిక్ సమస్యను కూడా త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి త్వరలోనే చుట్టూ పక్కల కాలనీ వాసులతో అదేవిధంగా అధికారులతో మీటింగ్ ఏర్పాటు చేస్తామని,నియోజకవర్గంలో ప్రతి సమస్యపైన నాకు అవగాహన ఉంది అని త్వరలోనే ప్రతి ఒక్కటి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అలాగే నూతన రోడ్లు కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ లగ్గోని శ్రీధర్ గౌడ్,దూసరి మధుగౌడ్,నవీద్ కాలనీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,జనరల్ సెక్రటరీ శ్రీనివాస రావు,
కోశాధికారి విజయ్ కుమార్,ఉపాదక్షులు ఆంజనేయులు,సయ్యద్ జాహీద్ అలీ,మల్లేశ్,జాయింట్ సెక్రటరీ రఘుపతి,ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టిడ్కో ఇళ్ల వసతుల కోసం రూ.4,450 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ

**విశాఖకు ఏఐజీ ఆసుపత్రి.. పరిశ్రమలకు భూ కేటాయింపులకు మంత్రిమండలి ఆమోదం**


**పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతం చేసేందుకు అదనపు నిధులు మంజూరు**

**విశాఖలో ఏఐజీ ఆసుపత్రి ఏర్పాటుకు 9 ఎకరాల భూమి కేటాయింపు**

**టిడ్కో ఇళ్ల మౌలిక వసతుల కోసం రూ.4,450 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ**

**అమరావతిలో వీధిపోటు ప్లాట్ల స్థానంలో వేరేవి ఇచ్చేందుకు రైతులకు అవకాశం**

**అంతర్జాతీయ అథ్లెట్ జ్యోతి యర్రాజీకి గ్రూప్-1 ఉద్యోగం, ఇంటి స్థలం**



**అమరావతి,జనవరి 28 ప్రజావినికిడి**

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో పలు కీలక నిర్ణయాలకు ఆమోదం లభించింది. పోలవరం ప్రాజెక్టును వేగవంతం చేయడం, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి, పేదలకు గృహ నిర్మాణం వంటి అంశాలపై కేబినెట్ ప్రధానంగా దృష్టి సారించింది. సమావేశం అనంతరం సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరాలు వెల్లడించారు.

**పోలవరం పూర్తికి అదనపు నిధులు**

వచ్చే ఏడాది మార్చి-ఏప్రిల్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని మంత్రి తెలిపారు. డ్యామ్ నిర్మాణానికి అవసరమైన రాయిని సేకరించేందుకు రూ. 247 కోట్లు, లెఫ్ట్ సైడ్ కనెక్టివిటీలో నావిగేషన్ టన్నెల్ నిర్మాణం కోసం రూ. 4.49 కోట్ల అదనపు బడ్జెట్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. డ్యామ్ నిర్మాణానికి 71.63 లక్షల క్యూబిక్ మీటర్ల రాయి అవసరం కాగా, గతంలో తవ్విన రాళ్లలో 50% మాత్రమే నాణ్యంగా ఉన్నాయని, అందువల్ల హిల్ నెం. 902 నుంచి కొత్తగా రాయిని వెలికితీయడానికి ఈ నిధులు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ పనులను మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ (వీజుXూ)కు అప్పగించారు.

**గృహ నిర్మాణం, అమరావతిపై కీలక నిర్ణయాలు**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన (అర్బన్) కింద టిడ్కో ఇళ్ల నిర్మాణానికి అవసరమైన మౌలిక వసతుల కోసం హడ్కో నుంచి రూ. 4,450 కోట్ల రుణం పొందేందుకు ఏపీ టిడ్కోకు ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీని కేబినెట్ రాటిఫై చేసింది. గత ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని, ఈ ప్రభుత్వం జూన్ నాటికి పెండింగ్ ఇళ్లను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని మంత్రి స్పష్టం చేశారు. కొత్తగా ఇళ్ల కోసం వచ్చిన 10 లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, 2029 నాటికి అర్హులైన పేదలందరికీ ఇళ్లు అందించడమే లక్ష్యమని సీఎం ఆదేశించినట్లు తెలిపారు.

అమరావతిలో భూసమీకరణలో భాగంగా ప్లాట్లు పొందిన రైతుల్లో వీధిపోటు, ఇతర వాస్తు సమస్యలు ఉన్న 112 మందికి వేరే ప్లాట్లు కేటాయించేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అధికారం ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అయితే, ఈ అవకాశం ఒరిజినల్ అలాటీలకు మాత్రమే వర్తిస్తుందని స్పష్టం చేసింది. అలాగే, రాజధాని ప్రాంతంలో భూమిలేని నిరుపేదలకు ఇచ్చే రూ. 5000 పెన్షన్‌ను, వారి తల్లిదండ్రులు మరణిస్తే మైనర్ పిల్లలకు బదిలీ చేసేందుకు కూడా ఆమోదం లభించింది.

**పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడులకు ప్రోత్సాహం**

విశాఖపట్నంలో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించేందుకు ఏఐజీ (ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ) ఆసుపత్రి ఏర్పాటుకు ఎండాడలో 9.04 ఎకరాల భూమిని కేటాయించారు. ఎకరాకు రూ. 5 కోట్ల చొప్పున ఈ భూమిని కేటాయించినట్లు మంత్రి తెలిపారు.

రిలయన్స్ ఇండస్ట్రీస్ రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న 500 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల కోసం అవసరమైన నేపియర్ గ్రాస్ పెంపకానికి భూములను కేటాయించారు. ప్రకాశం, అన్నమయ్య జిల్లాల్లో సుమారు 1544 ఎకరాలను ఎకరాకు రూ. 15,000 వార్షిక లీజు ప్రాతిపదికన కేటాయించారు.

ఇక కృష్ణపట్నం, రామాయపట్నం పోర్టుల వద్ద ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధికి అవసరమైన భూములను ఏపీ మారిటైమ్ బోర్డుకు బదలాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో మెగా టెక్స్‌టైల్ పార్క్ కోసం ఏపీఐఐసీకి 77.33 ఎకరాలను ఎకరాకు రూ. 7.5 లక్షల చొప్పున కేటాయించారు. దీంతోపాటు రాష్ట్రంలో మెగా సోలార్ ప్లాంట్ల నిర్మాణం కోసం అనంతపురం, అన్నమయ్య, నంద్యాల జిల్లాల్లో వేల ఎకరాల భూమిని లీజుకు ఇచ్చేందుకు కూడా మంత్రిమండలి అంగీకరించింది.

**అథ్లెట్ జ్యోతి యర్రాజీకి అండగా ప్రభుత్వం**

అంతర్జాతీయ అథ్లెట్, అర్జున అవార్డు గ్రహీత కుమారి యర్రాజి జ్యోతి ప్రతిభను గుర్తిస్తూ ఆమెకు గ్రూప్-1 స్థాయి ఉద్యోగం, విశాఖపట్నంలో 500 గజాల నివాస స్థలం కేటాయించాలని కేబినెట్ నిర్ణయించింది. పేదరికం నుంచి వచ్చి దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న జ్యోతికి ఇప్పటికే ప్రభుత్వం రూ. 76.25 లక్షల నగదు ప్రోత్సాహకాలు అందించిందని, భవిష్యత్తులో శిక్షణ కోసం కూడా ఆర్థిక సహాయం అందిస్తుందని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

**తిరుపతి లడ్డూ వివాదంపై చర్చ**

తిరుపతి లడ్డూ ప్రసాదం నాణ్యతపై వచ్చిన ఆరోపణల గురించి కేబినెట్‌లో చర్చ జరిగిందని మంత్రి తెలిపారు. లడ్డూలో కల్తీ జరిగిందన్నది వాస్తవమేనని, అయితే ఏ పదార్థాలు కలిపారనే దానిపై పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేస్తుందని ఆయన పేర్కొన్నారు.

# కీర్తిచక్ర మేజర్‌కు ఏపీ ప్రభుత్వం భారీ నజరానా..

## రూ.1.25 కోట్ల నగదు బహుమతి

**అమరావతి,జనవరి 28 ప్రజావినికిడి**

కీర్తి చక్ర పురస్కార గ్రహీత, మేజర్ మల్లా రామ్‌గోపాల్‌నాయుడికి ఏపీ ప్రభుత్వం భారీ నగదు బహుమతి ప్రకటించింది. ఆయనకు రూ.1.25 కోట్లు అందిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామలరావు ఉత్తర్వులిచ్చారు. మేజర్ రామ్‌గోపాల్‌నాయుడు స్వస్థలం శ్రీకాకుళం జిల్లాలోని సంతబొమ్మాళి మండలం నగిరిపెంట గ్రామం.



2023 అక్టోబర్ 26న జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో జరిగిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్‌లో మేజర్ రామ్‌గోపాల్ నాయుడు అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించారు. ప్రాణాలకు తెగించి ఉగ్రవాదులతో పోరాడి, తన సహచర సైనికుల ప్రాణాలను కాపాడారు. ఆయన వీరత్వానికి గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం 2024 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కీర్తి చక్ర పురస్కారాన్ని ప్రకటించింది. కుప్వారా జిల్లాలో ఉగ్రవాదులు చొరబడ్డారన్న సమాచారంతో రామ్‌గోపాల్ నాయుడు బృందం గాలింపు చర్యలు చేపట్టింది. స్థానిక ఇళ్లలో దాక్కున్న ఐదుగురు ఉగ్రవాదులు సైన్యంపై కాల్పులు జరపగా, మేజర్ రామ్‌గోపాల్ ఏమాత్రం వెనకాడకుండా ఎదురుదాడికి దిగారు. అత్యంత సమీపం నుంచి ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టారు. మరో ఉగ్రవాది గ్రెనేడ్ విసరగా, చాకచక్యంగా తప్పించుకుని అతడిని కూడా హతమార్చారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం ఐదుగురు ఉగ్రవాదులను మట్టుబెట్టి ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు.

సాయుధ బలగాల్లో 'చక్ర' అవార్డులు పొందిన వారికి నగదు బహుమతులు అందించాలన్న ప్రభుత్వ విధానంలో భాగంగా ఏపీ సర్కార్ ఈ ప్రోత్సాహకాన్ని ప్రకటించింది. శౌర్య పురస్కారం అందుకున్న ఏకైక తెలుగు మేజర్‌గా ఆయన ప్రశంసలు అందుకుంటున్నారు.

# రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై జనసేన చర్యలు.. విచారణకు కమిటీ

**అమరావతి, జనవరి 28 ప్రజావినికిడి**




ఏపీ రాజకీయాల్లో కలకలం రేపిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో జనసేన పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీధర్‌పై ఓ మహిళ చేసిన ఆరోపణలు, విడుదల చేసిన వీడియోల నేపథ్యంలో ఈ అంశంపై విచారణ జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన కమిటీని నియమించింది. విచారణ పూర్తయ్యేంత వరకు శ్రీధర్‌ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది.ఈ మేరకు జనసేన పార్టీ ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "తిరుపతి జిల్లా రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్‌పై ప్రసార మాధ్యమాలలో వచ్చిన వార్తలు, ఒక మహిళ చేసిన ఆరోపణలపై విచారణ చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది" అని ప్రకటనలో పేర్కొంది. టి. శివశంకర్, తంబళ్ళపల్లి రమాదేవి, టి.సి. వరుణ్‌లతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపింది.ఏడు రోజుల్లోగా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను ఆదేశించారు. ఆరోపణల్లోని నిజానిజాలను విచారించి, వారం రోజుల్లోగా పార్టీకి నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించారు. ఈ నివేదికను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని, అప్పటివరకు శ్రీధర్ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనరాదని జనసేన స్పష్టం చేసింది.

# ఒక రోజు ముందే పెన్షన్ల పంపిణీ

**అమరావతి, జనవరి 28 ప్రజావినికిడి**




ఏపీలోని పింఛనుదారులకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద ప్రతినెలా అందించే పింఛన్లను ఈసారి ఒక రోజు ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించింది. ఫిబ్రవరి నెలకు సంబంధించిన పింఛను డబ్బులను ఈ నెల 31వ తేదీనే లబ్ధిదారులకు అందజేయనుంది. ఈ మేరకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అవసరమైన నగదును ఈ నెల 30 నాటికే సచివాలయాలకు పంపించేందుకు చర్యలు చేపట్టారు.సాధారణంగా ప్రతినెలా ఒకటో తేదీన పింఛన్లు పంపిణీ చేస్తారు. అయితే, ఈసారి ఫిబ్రవరి 1న రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. అదే రోజు ఆదివారం కూడా వచ్చింది. ఈ కారణాల వల్ల సచివాలయ ఉద్యోగులతో పింఛన్ల పంపిణీ చేయించడం ఇబ్బంది అవుతుందని భావించిన ప్రభుత్వం, ఒక రోజు ముందుగానే ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసింది.పింఛన్ల పంపిణీ తేదీలను ఇలా మార్చడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా పలు సందర్భాల్లో ప్రభుత్వం ఒకటో తేదీకి ముందే పింఛన్లు పంపిణీ చేసింది. సాధారణంగా నెల మొదటి తేదీన సెలవు దినం వచ్చినప్పుడు, లబ్ధిదారుల సౌకర్యం కోసం ముందుగానే నగదు పంపిణీ చేస్తున్నారు. ఇటీవలే జనవరి 1న నూతన సంవత్సరం సెలవు కావడంతో డిసెంబర్ 31నే పింఛన్లు అందజేశారు. ఇప్పుడు అదే తరహాలో ఫిబ్రవరి నెల పింఛన్లను కూడా ముందుగానే పంపిణీ చేయాలని నిర్ణయించారు.

# శబరిమల బంగారం కేసులో కీలక మలుపు..

## వీడిన చిక్కుముడి!

**అమరావతి,జనవరి 28 ప్రజావినికిడి**

దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన శబరిమల గర్భగుడి స్వర్ణ బంధనం (బంగారు తాపడం) చోరీ కేసులో కీలక పురోగతి లభించింది. గర్భగుడి తలుపులను మార్చలేదని, వాటిపై ఉన్న రాగి రేకుల మీద నుంచి బంగారు పొరను మాత్రమే నేర్పుగా దోచుకున్నారని శాస్త్రవేత్తల పరిశోధనలో తేలింది. ఈ మేరకు విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ శాస్త్రవేత్తలు సమర్పించిన నివేదికను, ప్రత్యేక దర్యాప్తు బృందం బుధవారం కేరళ హైకోర్టుకు సమర్పించింది.



ప్రస్తుతం గర్భగుడికి ఉన్నవి అసలైన రాగి రేకులేనని, వాటిని మార్చలేదని వీఎస్ఎస్‌సీ శాస్త్రవేత్తలు తమ నివేదికలో స్పష్టం చేశారు. తలుపుల చెక్క ఫ్రేమ్‌వర్క్ (స్థానికంగా 'కట్టిల్' అంటారు) కూడా పాతదేనని నిర్ధారించారు. దొంగిలించబడింది ఘనమైన బంగారం కాదని, రాగి రేకులపై ఉన్న బంగారు పొర మాత్రమేనని తేల్చారు. కొన్ని రేకులపై బంగారం శాతం గణనీయంగా తగ్గడాన్ని బట్టి, రసాయనాలను ఉపయోగించి బంగారాన్ని వేరు చేసి ఉంటారని అంచనా వేశారు.రేకులపై కనిపించిన మార్పుల వల్ల వాటిని పూర్తిగా మార్చేసి ఉంటారని ఇప్పటివరకు ప్రచారం జరిగింది. అయితే, బంగారం వెలికితీతకు ఉపయోగించే పాదరసం వంటి రసాయనాల ప్రయోగం వల్లే వాటి ఉపరితలంలో మార్పులు వచ్చాయని, భౌతికంగా వాటిని మార్చలేదని శాస్త్రవేత్తలు వివరించారు. ఈ వాదనతో అంతర్జాతీయ ముఠాలకు విక్రయించి ఉంటారన్న ఊహాగానాలకు తెరపడినట్టయింది.

ఈ కేసుకు సంబంధించి మరిన్ని విశ్లేషణలు కొనసాగుతున్నాయని, పాత గర్భగుడి తలుపుల నమూనాలతో పోల్చి తుది నివేదికను త్వరలోనే సమర్పిస్తామని వీఎస్ఎస్‌సీ అధికారులు సిట్‌కు తెలిపారు. ఈ శాస్త్రీయ ఆధారాలతో దర్యాప్తునకు స్పష్టమైన దిశానిర్దేశం లభించింది. గర్భగుడి నిర్మాణాలను మార్చకుండా, కేవలం రసాయన ప్రక్రియ ద్వారా బంగారాన్ని ఎలా దొంగిలించారు, ఈ నేరం వెనుక ఉన్నదెవరు అనే కోణంలో ఇప్పుడు విచారణ జరగనుంది.

# చుక్కలనంటిన పసిడి, వెండి..

## రికార్డు స్థాయిలో పెరిగిన ధరలు

**అమరావతి,జనవరి 28 ప్రజావినికిడి**




బంగారం, వెండి ధరల పరుగు ఆగడం లేదు. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక, రాజకీయ అనిశ్చితుల కారణంగా పెట్టుబడిదారులు సురక్షితమైన ఆస్తుల వైపు మొగ్గు చూపుతున్నారు. దీంతో పసిడి, వెండికి డిమాండ్ పెరిగి ధరలు రికార్డు స్థాయికి దూసుకెళ్తున్నాయి. తాజాగా బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి సైతం కిలోకు ఏకంగా సుమారు రూ.10,000 పెరగడం గమనార్హం.ఈరోజు ఉదయం 11:00 గంటల సమయానికి హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,65,170కి చేరింది. అలాగే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 పెరిగి రూ.1,51,400 వద్ద కొనసాగుతోంది. దేశ రాజధాని ఢిల్లీలోనూ ఇదే పరిస్థితి ఉంది. అక్కడ 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,65,300 ఉండగా, 22 క్యారెట్ల ధర రూ.1,51,550గా నమోదైంది.మరోవైపు బంగారం బాటలోనే వెండి కూడా పరుగులు పెడుతోంది. నిన్నటితో పోల్చితే కిలో వెండిపై రూ.10,000 పెరిగి, హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,000కి చేరింది. ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది. అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో ఈ ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

# వైఎస్సార్ నుంచి అజిత్ పవార్ వరకూ..!

## గగనతలంలో ప్రాణాలు కోల్పోయిన ఎందరో ప్రముఖులు

**న్యూఢిల్లీ, జనవరి 28:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ సీనియర్ నాయకుడు అజిత్ పవార్ విమాన ప్రమాదంలో మరణించడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. భారత్‌లో ఇప్పటి వరకూ జరిగిన విమాన ప్రమాదాల్లో ఎందరో ప్రజా నేతలు ప్రాణాలు కోల్పోయారు. తాజా దుర్ఘటన రాజకీయ ప్రముఖుల గగనతల ప్రయాణాల్లో భద్రతా వైఫల్యాలను మరోసారి ఎత్తిచూపింది. గత కొన్ని దశాబ్దాల్లో విమాన, హెలికాప్టర్ ప్రమాదాల్లో మరణించిన ప్రముఖ రాజకీయ నేతల వివరాలు ఇవీ...



### దోర్జీ ఖండు (2011)

అరుణాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉన్న దోర్జీ ఖండు 2011 ఏప్రిల్ 30న తవాంగ్ జిల్లా సమీపంలో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. హిమాలయ ప్రాంతంలో వాతావరణంలో అనిశ్చితి కారణంగా టేకాఫ్ తీసుకున్న కాసేపటికే హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. రోజుల తరబడి గాలింపు చర్యలు చేపట్టిన వైమానిక దళం, సైన్యం.. దట్టమైన అటవీ ప్రాంతంలో శిథిలాలను గుర్తించాయి.

### వైఎస్ రాజశేఖరరెడ్డి (2009)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి 2009 సెప్టెంబరు 2న హెలికాప్టర్ ప్రమాదంలో చనిపోయారు. రాజకీయ పర్యటన కోసం హైదరాబాద్ నుంచి చిత్తూరు జిల్లాకు వెళుతుండగా ఆయన ప్రయాణిస్తున్న బెల్ 430 హెలికాప్టర్.. ప్రతికూల వాతావరణం కారణంగా నల్లమల అటవీ ప్రాంతంలో కుప్పకూలిపోయింది.

### ఓంప్రకాశ్ జిందాల్, సురేంద్ర సింగ్ (2005)

జిందాల్ గ్రూపు వ్యవస్థాపకుడు, హరియాణా మంత్రి ఓంప్రకాశ్ జిందాల్, వ్యవసాయ మంత్రి సురేంద్ర సింగ్ ఉత్తరప్రదేశ్‌లోని సహారన్‌పూర్ సమీపంలో 2005 మార్చి 3న జరిగిన కింగ్ కోబ్రా హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు.

### జీఎంసీ బాలయోగి (2002)

అప్పటి లోక్‌సభ స్పీకర్, టీడీపీ నాయకుడు బాలయోగి 2002 మార్చి 3న జరిగిన బెల్ 206 హెలికాప్టర్ ప్రమాదంలో మరణించారు. వాతావరణం అనుకూలించక ఆ హెలికాప్టర్ కృష్ణా జిల్లాలో కూలిపోయింది.

### మాధవరావు సింధియా (2001)

కాంగ్రెస్ సీనియర్ నేత, కేంద్ర మంత్రి మాధవరావు సింధియా 2001 సెప్టెంబరు 30న ఉత్తరప్రదేశ్‌లోని మెయిన్‌పురి సమీపంలో జరిగిన బీచ్‌క్రాఫ్ట్ సీ90 విమాన ప్రమాదంలో చనిపోయారు. ఢిల్లీ నుంచి కాన్పూర్ వెళ్తున్న విమానం వాతావరణం ప్రతికూలంగా మారడంతో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్పకూలింది.

# అజిత్ పవార్ మరణం.. పైలట్ల నుంచి అలాంటి కాల్ రాలేదు

## : డీజీసీఏ కీలక విషయం వెల్లడి

**జనవరి 28 ప్రజావినికిడి**



మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం కూలిపోయిన ఘటనపై డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) స్పందించింది. ల్యాండింగ్ సమయంలో రన్ వేను గుర్తించడంలో పైలట్లకు ఇబ్బందులు ఎదురైనట్లు పేర్కొంది. మొదటిసారి రన్ వేపై విమానం ల్యాండింగ్‌కు పైలట్ ప్రయత్నించారని, కానీ సరిగ్గా కనిపించకపోవడంతో గాల్లోనే చక్కర్లు కొట్టినట్లు వెల్లడించారు.రెండోసారి ల్యాండింగ్‌కు ప్రయత్నించే ముందు గో అరౌండ్ పాటించినట్లు సమాచారం ఉందని, ఈ సమయంలో పైలట్ల నుంచి ఆపదలో ఉన్నామని తెలియజేసే ఎలాంటి మేడే కాల్స్ రాలేదని డీజీసీఏ కీలక విషయం వెల్లడించింది. బారామతిలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.

# అనంతలో బడి బస్సు దగ్ధం

## విద్యార్థులు క్షేమం



**పుట్లూరు, జనవరి 28:**అనంతపురం జిల్లా పుట్లూరు మండలం చింతకుంట గ్రామ సమీపంలో ప్రైవేటు పాఠశాల బస్సు అగ్నికి ఆహుతైంది. పుట్లూరులోని శ్రీరామ గ్లోబల్ స్కూల్ బస్సు బుధవారం సాయంత్రం విద్యార్థులను ఎక్కించుకొని కడవకల్లు వెళుతుండగా చింతకుంట వద్ద ఉన్నట్లుండి ఆగిపోయింది. డ్రైవర్ బస్సు దిగి పరిశీలించగా, బస్సు కింది భాగంలో మంటలు కనిపించాయి. దీంతో వెంటనే విద్యార్థులను కిందకు దించేశారు. ఆతర్వాత మంటలు పెరిగి బస్సు దగ్ధమైంది. బస్సులోని సుమారు 20 మంది విద్యార్థులు సురక్షితంగా బయటపడ్డారు. వారిని మరో బస్సులో ఇళ్లకు తరలించారు. బస్సు ఫిట్‌నెస్ సరిగా లేకపోవడంతోనే ప్రమాదం జరిగిందని సమాచారం

# ఐసీసీ ర్యాంకింగ్స్‌లో మళ్లీ టాప్‌టెన్‌లోకి సూర్యకుమార్




ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టీ20 ర్యాంకింగ్స్ లో భారత క్రికెట్ జట్టు సారథి సూర్యకుమార్ యాదవ్ టాప్ టెన్ (శీజూ 10) బ్యాట్స్‌మెన్ జాబితాలో తిరిగి చోటు దక్కించుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు మ్యాచ్?ల టీ20 సిరీస్‌లో అదరగొడుతున్న సూర్యకుమార్.. ఐదు స్థానాలు ఎగబాకి 717 రేటింగ్ పాయింట్లతో ఏడో స్థానానికి ఎగబాకాడు.పొట్టి క్రికెట్?లో పరుగులు సాధించడానికి ఇబ్బందిపడుతున్న సూర్యకుమార్ మళ్లీ ఫామ్?లోకి వచ్చాడు. న్యూజిలాండ్?తో జరిగిన రెండో టీ20లో 82, మూడో టీ20లో 57 పరుగులు చేసి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించాడు. భారత ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా మూడో టీ20లో 68 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్? ఆడాడు. కేవలం 14 బంతుల్లోనే అర్ధసెంచరీ చేశాడు.నాగపూర్‌తో జరిగిన తొలి మ్యాచులో 35 బంతుల్లో 84 పరుగులు చేశాడు. తాజా ఐసీసీ ర్యాంకింగ్స్?లో 929 రేటింగ్ పాయింట్లతో తన అగ్రస్థానాన్ని పదిలం చేసుకున్నాడు. ఇంగ్లండ్? క్రికెటర్ ఫిల్ సాల్ట్ (849), తిలక్ వర్మ (781) వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా నాలుగు స్థానాలు ఎగబాకి 13వ ర్యాంకులో నిలిచాడు.అదేవిధంగా మూడో టీ20లో మూడు వికెట్లు తీసి రాణించాడు. ఆల్ రౌండర్ల విభాగంలో హార్దిక్? పాండ్య ఒక స్థానం ఎగబాకి మూడో ర్యాంకుకు, శివమ్ దుబే ఐదు స్థానాలు ఎగబాకి పదకొండవ ర్యాంకుకు చేరుకున్నారు. అక్షర్ పటేల్ 3 స్థానాలు పడిపోయి 13వ ర్యాంకులో ఉన్నాడు.

# భారత్‌తో మ్యాచ్ ఆడకపోతే పాకిస్థాన్ బికారే



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం నిప్పు మీద నడుస్తోంది. టీ20 వరల్డ్ కప్ 2026లో భాగంగా ఫిబ్రవరి 15న భారత్‌తో జరగాల్సిన హై-వోల్టేజ్ మ్యాచ్?ను బహిష్కరించాలనే ఆలోచన పీసీబీని ఇరకాటంలో పడేసింది. రాజకీయ కారణాల వల్ల లేదా భారత్ తమ దేశానికి రావడం లేదనే కోపంతో మ్యాచ్ ఆడకూడదని నిర్ణయిస్తే, దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. ఈ ఒక్క మ్యాచ్ బహిష్కరణ వల్ల పాకిస్థాన్ దాదాపు 38 మిలియన్ డాలర్ల (సుమారు రూ.348 కోట్లు) నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.ఎందుకు ఇంత భారీ జరిమానాప్రపంచ క్రికెట్‌లో భారత్-పాకిస్థాన్ మ్యాచ్ అంటేనే కాసుల వర్షం. బ్రాడ్?కాస్టర్లు, స్పాన్సర్లు, అడ్వర్టైజింగ్ కంపెనీలు ఈ ఒక్క మ్యాచ్ ద్వారానే వందల కోట్లు సంపాదిస్తాయి. ఒకవేళ పాకిస్థాన్ తప్పుకుంటే, బ్రాడ్?కాస్టర్ కంపెనీకి జరిగే నష్టాన్ని పీసీబీ నుంచి వసూలు చేసేందుకు వారు చట్టపరమైన చర్యలు తీసుకుంటారు. ఐసీసీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం.. పీసీబీకి అందే వార్షిక ఆదాయం నుంచి ఈ జరిమానా మొత్తాన్ని కోత విధించే అవకాశం ఉంది. ఇప్పటికే ఆర్థిక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్‌కు ఇది కోలుకోలేని దెబ్బ.పీసీబీ ముందున్న ప్రత్యామ్నాయాలుపాకిస్థాన్ మీడియా కథనాల ప్రకారం.. బోర్డు చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో భేటీ అయి పలు అంశాలపై చర్చించారు. వారి ముందు ప్రస్తుతం నాలుగు ఆప్షన్లు ఉన్నట్లు తెలుస్తోంది:టోర్నమెంట్ మొత్తాన్ని బహిష్కరించడం. కేవలం భారత్‌తో మ్యాచ్‌కు దూరంగా ఉండటం.నల్ల బ్యాడ్జీలు ధరించి అన్ని మ్యాచ్‌లు ఆడటం.టోర్నీలో తమ విజయాలను బంగ్లాదేశ్‌కు అంకితం చేయడం ద్వారా నిరసన తెలపడం. కానీ, మొదటి రెండు ఆప్షన్లు పాక్ క్రికెట్‌ను సర్వనాశనం చేస్తాయి. ఐసీసీ నుంచి నిషేధం ఎదుర్కోవడమే కాకుండా, భవిష్యత్తులో జరిగే మెగా టోర్నీలకు కూడా అనర్హత వేటు పడే ప్రమాదం ఉంది.నిర్ణయం ఎప్పుడుఈ తీవ్రమైన సమస్యపై తుది నిర్ణయం శుక్రవారం లేదా వచ్చే సోమవారం లోపు వెలువడే అవకాశం ఉంది. ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ అభిమానులు ఈ వివాదాన్ని ఆసక్తిగా గమనిస్తున్నారు. ఒకవేళ పాకిస్థాన్ మెట్టు దిగి మ్యాచ్ ఆడితే సమస్య సద్దుమణుగుతుంది, లేదంటే పాక్ క్రికెట్ చరిత్రలో ఇది ఒక చీకటి అధ్యాయంగా మిగిలిపోతుంది. సొంత గడ్డపై తమ పరువు కాపాడుకోవాలా లేక ఆర్థికంగా చితికిపోవాలా అనే సందిగ్ధంలో పాకిస్థాన్ ప్రభుత్వం కొట్టుమిట్టాడుతోంది.

# వరల్డ్ కప్ 2024 ఫైనల్ రిపీట్




: టీ20 వరల్డ్ కప్ 2026 సమరం మొదలవడానికి సమయం దగ్గర పడింది. ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా తన సత్తా చాటేందుకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 7 నుంచి అధికారికంగా టోర్నమెంట్ ప్రారంభం కానుండగా, దానికి ముందు అన్ని జట్లు వార్మప్ మ్యాచ్?లలో తలపడనున్నాయి. ఇందులో భాగంగా భారత జట్టు తన ఏకైక వార్మప్ మ్యాచ్?ను పటిష్టమైన సౌత్ ఆఫ్రికాతో ఆడనుంది. 2024 వరల్డ్ కప్ ఫైనల్ ప్రత్యర్థుల మధ్య జరగనున్న ఈ పోరు అభిమానుల్లో అప్పుడే ఆసక్తిని రేకెత్తిస్తోంది.టీ20 ప్రపంచకప్ 2026 సన్నాహాల్లో భాగంగా భారత క్రికెట్ జట్టు తన వ్యూహాలకు పదును పెడుతోంది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా, ఫిబ్రవరి 4న నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో సౌతాఫ్రికాతో తలపడనుంది. గతేడాది జరిగిన టీ20 వరల్డ్ కప్ ఫైనల్?లో ఈ రెండు జట్లు తలపడగా, భారత్ విజయం సాధించి ట్రోఫీని గెలుచుకుంది. ఇప్పుడు మళ్లీ అదే ప్రత్యర్థితో వార్మప్ మ్యాచ్ జరుగుతుండటంతో ప్రాక్టీస్ మ్యాచ్ అయినప్పటికీ దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ మ్యాచ్ సాయంత్రం 7 గంటలకు ప్రారంభం కానుంది.ఈ మెగా టోర్నమెంట్ ఫిబ్రవరి 7 నుంచి అధికారికంగా ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లు తలపడతాయి. విశేషమేమిటంటే.. ఇంగ్లండ్, ఆస్ట్రేలియా వంటి అగ్రశ్రేణి జట్లు ఎలాంటి అధికారిక వార్మప్ మ్యాచ్?లు ఆడటం లేదు. అవి నేరుగా ద్వైపాక్షిక సిరీస్‌ల ద్వారా ప్రాక్టీస్ చేయాలని నిర్ణయించుకున్నాయి. మరోవైపు పాకిస్థాన్ కూడా ఒకే ఒక వార్మప్ మ్యాచ్?ను ఫిబ్రవరి 4న ఐర్లాండ్‌తో కొలంబో వేదికగా ఆడనుంది. బంగ్లాదేశ్ స్థానంలో వచ్చిన స్కాట్లాండ్ జట్టు మాత్రం రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడబోతోంది.భారత ప్రధాన జట్టుతో పాటు, ఇండియా-ఏ జట్టు కూడా ఈ ప్రాక్టీస్ సెషన్లలో భాగం కానుంది. దేశవాళీ, యువ ఆటగాళ్లకు అంతర్జాతీయ జట్లతో తలపడే అవకాశం కల్పించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫిబ్రవరి 2న నవీ ముంబైలో ఇండియా-ఏ, యూఎస్ఏ జట్లు తలపడనుండగా, ఫిబ్రవరి 6న బెంగళూరులో నమీబియాతో ఇండియా-ఏ తలపడనుంది. ఈ మ్యాచ్?లు యువ ఆటగాళ్లకు తమ టాలెంట్?ను నిరూపించుకోవడానికి ఒక మంచి వేదికగా నిలవనున్నాయి.

# బడ్జెట్ అనే పదం ఎక్కడి నుండి వచ్చింది




దేశ కేంద్ర బడ్జెట్ 2026 ఆదివారం ఫిబ్రవరి 1వ తేదీ నాడు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్. ఇది నిర్మలమ్మకు తొమ్మిదవ కేంద్ర బడ్జెట్. ఆమె ఉదయం 11 గంటలకు తన బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభిస్తారు. ట్రంప్ సుంకాలపై ప్రపంచ ఉద్రిక్తతల మధ్య, మోడీ ప్రభుత్వ బడ్జెట్?లో ఏది ప్రత్యేకంగా ఉంటుందో తెలిసిపోనుంది. దానికి ముందు దేశ బడ్జెట్ గురించి మీకు తెలియని కొన్ని ఆసక్తికరమైన విషయాలు ఉన్నాయి. "బడ్జెట్" అనే పదం ఎక్కడి నుండి వచ్చింది ప్రజలు తరచుగా బడ్జెట్ గురించి చర్చిస్తారు. ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని నిశితంగా పరిశీలిస్తారు. కానీ "బడ్జెట్" అనే పదం ఎక్కడ ఉద్భవించిందో మీకు తెలుసా ఇది ఫ్రెంచ్ పదం "బుల్గా" నుండి ఉద్భవించింది. అంటే సాధారణ పరిభాషలో తోలు సంచి అని అర్థం. ఫ్రెంచ్ పదం "బౌగెట్" "బల్గా" నుండి ఉద్భవించింది. దీని నుండి ఆంగ్ల పదం "బాగెట్" వచ్చింది. ఈ పదం "బాగెట్" నుండి "బడ్జెట్" అనే పదం వాడుకలోకి వచ్చింది. దాని పేరుకు తగ్గట్టుగానే బడ్జెట్‌లను చాలా కాలం పాటు తోలు సంచులలో తీసుకెళ్లేవారు. కాలానుగుణంగా బడ్జెట్ బ్రీఫ్ కేసును మార్చారు.బడ్జెట్ అనే పదం వచ్చిన తర్వాత ప్రపంచంలో మొదటి సాధారణ బడ్జెట్‌ను ఎక్కడ ప్రవేశపెట్టారో, ఎప్పుడు ప్రవేశపెట్టారో, ఎవరు ప్రవేశపెట్టారో తెలుసుకుందాం. బడ్జెట్ చరిత్రను పరిశీలిస్తే ప్రభుత్వం ప్రజలకు సమర్పించే సంవత్సరానికి దేశ ఆదాయం మరియు వ్యయాల ఖాతా అయిన బడ్జెట్ పత్రం మొదట బ్రిటన్?లో ప్రారంభించారని నివేదికలు చెబుతున్నాయి. భారతదేశపు తొలి బడ్జెట్ (భారతదేశపు తొలి బడ్జెట్) బ్రిటిష్ కాలంలో ప్రవేశపెట్టారు. దీనిని బ్రిటిష్ ప్రభుత్వ ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ 1860 ఏప్రిల్ 7న బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం పొందిన తర్వాత స్వతంత్ర భారతదేశం తొలి బడ్జెట్ చరిత్రను పరిశీలిస్తే, దీనిని 1947 లో పార్లమెంటులో ప్రవేశపెట్టారు. బ్రిటిష్ వారు దేశం విడిచి వెళ్ళిన తర్వాత ఆర్.కె. షణ్ముఖం చెట్టి దేశానికి తొలి ఆర్థిక మంత్రి అయ్యారు. ఆయన నవంబర్ 26, 1947 న దేశ బడ్జెట్?ను ప్రవేశపెట్టారు. 1892 లో జన్మించిన షణ్ముఖం చెట్టి వృత్తిరీత్యా న్యాయవాది. అలాగే ప్రసిద్ధ ఆర్థికవేత్త.


# భారత్, యూరోపియన్ యూనియన్‌లు స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని విజయవంతంగా ముగించాయి.



వాషింగ్టన్ సుంకాల విధానాల వల్ల ఏర్పడిన అస్థిర ప్రపంచ వాతావరణం, వాణిజ్య అడ్డంకుల మధ్య ఈ ఒప్పందం కుదిరింది. ఈ ఖీూా యూరోపియన్ యూనియన్?కు భారత్? ఎగుమతులను రూ.64 లక్షల కోట్లు పెంచుతుందని భావిస్తున్నారు. ఇది భారతదేశ ూవీజులు, తయారీదారులు, రైతులు, నిపుణులకు జుఖ మార్కెట్లను కూడా తెరుస్తుంది. ఇది 9,425 టారిఫ్ లైన్లను తొలగించడం, వస్త్రాలు, దుస్తులు, తోలు, రత్నాలు, నగలు, హస్తకళలు, టీ, సుగంధ ద్రవ్యాలు, సముద్ర ఉత్పత్తులు, అలాగే ఇంజనీరింగ్ వస్తువులు, ఎలక్ట్రానిక్స్, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలతో సహా హైటెక్ ఎగుమతుల వంటి శ్రమ-ఇంటెన్సివ్ రంగాలకు మార్కెట్ ప్రాప్యతను పెంచాలని ప్రతిపాదిస్తుంది.ఈ అంశాలన్నింటిలో ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే ఈ ఖీూా అనేక రాష్ట్రాలకు భారీ ప్రయోజన చేకూరనుంది. వాటిలో మన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్? కూడా ఉన్నాయి. ఈ ఒప్పందం చిన్న రాష్ట్రాలకు, పెద్ద రాష్ట్రాలకు గణనీయంగా ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఉత్తరప్రదేశ్ నుండి తమిళనాడు వరకు డజనుకు పైగా రాష్ట్రాలు, పెద్దవి, చిన్నవి రెండూ ఎగుమతి ప్రయోజనాలు పొందనున్నాయి. ఈ ఒప్పందం నుండి తెలంగాణ, ఏపీ ఏ విధంగా ప్రయోజనం పొందుతాయో ఇప్పుడు చూద్దాం.తెలంగాణ.తెలంగాణ రాష్ట్రం వస్త్ర, అధునాతన తయారీ రంగాల సమతుల్య కలయిక నుండి ప్రయోజనం పొందుతుంది. హైదరాబాద్-వరంగల్ లింక్ వస్త్ర, దుస్తులు ఎగుమతులను విస్తరించగలదు, మీూవీజులు, శ్రమ-ఇంటెన్సివ్ యూనిట్లలో ఉపాధిని పెంచుతుంది. హైదరాబాద్ ఔషధాలు, ఎలక్ట్రానిక్స్, వైద్య పరికరాలు, ఇంజనీరింగ్ వస్తువుల ఎగుమతులు పెరుగుతాయి. ఇది అధిక-విలువైన ప్రపంచ సరఫరా గొలుసులలో రాష్ట్ర పాత్రను బలోపేతం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్.యూరోపియన్ యూనియన్ నుండి పెరుగుతున్న డిమాండ్, విలువ జోడింపు ద్వారా ఆంధ్రప్రదేశ్ తీరప్రాంత ఎగుమతి ఆర్థిక వ్యవస్థ బలంగా ప్రయోజనం పొందుతుందని భావిస్తున్నారు. విశాఖపట్నం, కాకినాడలలో రొయ్యలు, సముద్ర ఆహార ఎగుమతులు పెరుగుతాయని, మత్స్య, ప్రాసెసింగ్, కోల్డ్-చైన్ రంగాలలో ఉపాధిని సృష్టిస్తుందని భావిసు_న్నారు. విశాఖపట్నం ఎలక్ట్రానిక్స్ ఎగుమతులు కూడా పెరుగుతాయి.

# కిలో వెండి రూ.3.62లక్షలు- బంగారం రూ.1.65లక్షలు- రికార్డు స్థాయిలో పెరిగన ధరలు





బంగారం, వెండి ధరలు మరోసారి కొత్త రికార్డులు సృష్టించాయి. హైదరాబాద్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,65,200కు చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,49,150గా ఉంది. కేవలం 10 గ్రాములపై రూ.3,200 పెరగడం గమనార్హం. అదే సమయంలో వెండి ధర కూడా ఆకాశాన్ని తాకుతోంది. హైదరాబాద్?లో కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.హైదరాబాద్‌లో పది గ్రాముల బంగారం ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.విజయవాడలో 10 గ్రాముల పసిడి ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.విశాఖపట్నంలో పది గ్రాముల పుత్తడి ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది.ప్రొద్దుటూరులో 10 గ్రాముల పసిడి ధర రూ.1,65,200గా ఉంది. కిలో వెండి ధర రూ.3,62,000గా ఉంది. ధరలు పెరగడానికి కారణాలు ఇవే!ఇంతవరకు ఎప్పుడూ లేనంతగా ధరలు పెరగడంతో ఆభరణాల కొనుగోలుదారులు, వివాహ శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేయాలనుకునేవారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గత వారం వరకు ఉన్న ధరలతో పోలిస్తే కేవలం కొన్ని రోజుల్లోనే వేల రూపాయల మేర ధరలు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో ఇన్వెస్టర్లు సురక్షిత పెట్టుబడిగా బంగారాన్ని ఆశ్రయించడంతో పసిడి ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయి.తొలిసారి 5వేల డాలర్ల మార్క్ అయితే అంతర్జాతీయంగా కూడా బంగారం ధరలు మరోసారి రికార్డు స్థాయిని అందుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్?లో సోమవారం ఔన్స్? బంగారం ధర తొలిసారి 5వేల డాలర్లు దాటింది. స్పాట్? బంగారం ధర 1.98 శాతం పెరిగి 5 వేల 100 డాలర్లకు చేరింది. అమెరికా ద్రవ్య విధాన సడలింపు, కేంద్ర బ్యాంకుల బలమైన కొనుగోళ్లు, ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్?లోకి రికార్డు స్థాయిలో నిధుల ప్రవాహం వంటి కారణాలతో గతేడాది బంగారం 64 శాతం పెరిగింది.డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాల వల్లేఈ ఏడాది ఇప్పటికే పసిడి ధరలు 17 శాతం కంటే ఎక్కువగా పెరిగాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్? ట్రంప్ అంతర్జాతీయ సంబంధాలను కొత్తగా మలచడం సహా పెట్టుబడిదారులు సార్వభౌమ బాండ్లు, కరెన్సీల నుంచి బయటకు రావడం కూడా ఈ వృద్ధికి కారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అస్థిర పరిస్థితుల దృష్ట్యా బంగారం వైపు మొగ్గుచూపిన ఇన్వెస్టర్లుమరోవైపు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న అనూహ్య నిర్ణయాలు మార్కెట్‌లో అనిశ్చితిని పెంచుతున్నాయి.ఈ ఏడాది చివరి నాటికి బంగారం ధర మరింతగా!ముఖ్యంగా గ్రీన్?లాండ్?ను దక్కించుకునే క్రమంలో యూరోపియన్ దేశాలపై టారిఫ్లు వేస్తామన్న హెచ్చరికలు ఇన్వెస్టర్లలో ఆందోళన కలిగించాయి. చైనాతో వాణిజ్య ఒప్పందం చేసుకుంటే కెనడాపై 100 శాతం సుంకాలు విధిస్తామని ట్రంప్ ప్రకటించడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఫ్రాన్స్?తో వివాదం, బోర్డ్ ఆఫ్ పీస్ వంటి కొత్త అంతర్జాతీయ వేదికల ఏర్పాటు వల్ల ఐక్యరాజ్యసమితి ప్రాధాన్యత తగ్గుతుందన్న భయాలు నెలకొన్నాయి. చైనా వంటి దేశాల కేంద్ర బ్యాంకులు వరుసగా 14వ నెల కూడా భారీగా బంగారాన్ని కొనుగోలు చేయడం ధరల పెరుగుదలకు తోడైంది. ఈ ఏడాది చివరి నాటికి బంగారం ధర ఔన్స్‌కు 5,500 నుంచి 6,000 డాలర్ల వరకు చేరే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అస్థిర పరిస్థితుల దృష్ట్యా సురక్షితమైన పెట్టుబడిగా ఇన్వెస్టర్లు బంగారం వైపు మొగ్గు చూపుతున్నట్లు చెబుతున్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక





# ఇక సినిమా పాటలు పాడను : అర్జిత్ సింగ్

ప్రముఖ బాలీవుడ్ గాయకుడు, కోట్లాది మంది సంగీత ప్రియుల ఆరాధ్య దైవం అర్జిత్ సింగ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇకపై సినిమాలకు ప్లేబ్యాక్ సింగర్‌గా కొత్త పాటలు పాడబోనని ఆయన ప్రకటించారు. తన 15 ఏళ్ల సినీ ప్రస్థానానికి ముగింపు పలుకుతున్నట్లు మంగళవారం రాత్రి సోషల్ మీడియా ద్వారా వెల్లడించారు. ఈ అనూహ్య ప్రకటనతో ఆయన అభిమానులు, సినీ పరిశ్రమ తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. అయితే, సంగీతాన్ని మాత్రం తాను వీడటం లేదని, స్వతంత్ర కళాకారుడిగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తానని స్పష్టం చేశారు.“అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు. ఇన్నేళ్లుగా శ్రోతలుగా మీరు నాపై చూపిన ప్రేమకు ధన్యవాదాలు. ఇకపై సినిమాలకు ప్లేబ్యాక్ సింగర్‌గా కొత్త అవకాశాలు స్వీకరించబోవడం లేదని సంతోషంగా ప్రకటిస్తున్నాను. నా ప్రయాణాన్ని ఇక్కడితో ముగిస్తున్నాను. ఇది ఒక అద్భుతమైన ప్రయాణం“ అని అర్జిత్ సింగ్ తన ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో పేర్కొన్నారు. మరో పోస్ట్‌లో, “సంగీతాన్ని మాత్రం నేను వదిలిపెట్టను. దేవుడు నా పట్ల దయగా ఉన్నాడు. ఒక చిన్న కళాకారుడిగా భవిష్యత్తులో మరింత నేర్చుకుంటాను, స్వతంత్రంగా సంగీతాన్ని సృష్టిస్తాను. ఇప్పటికే అంగీకరించిన కొన్ని ప్రాజెక్టులు ఉన్నాయి, వాటిని పూర్తి చేస్తాను. కాబట్టి ఈ ఏడాది నా పాటలు కొన్ని విడుదల కావచ్చు“ అని ఆయన వివరణ ఇచ్చారు.ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను తన ప్రైవేట్ ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో పంచుకున్నారు. “ఈ నిర్ణయానికి ఒక్క కారణం కాదు, చాలా అంశాలు ఉన్నాయి. చాలా కాలంగా దీని గురించి ఆలోచిస్తున్నాను. నిజం చెప్పాలంటే, నాకు విసుగు వచ్చింది. ఎదుగుదలకు కొత్త రకం సంగీతాన్ని అన్వేషించాల్సిన అవసరం ఉంది. నాకు త్వరగా ఆసక్తి పోతుంది, అందుకే నా పాటల అరేంజ్‌మెంట్లను మార్చి లైవ్‌లో ప్రదర్శిస్తుంటాను“ అని అర్జిత్ పేర్కొన్నారు.

# యూత్ పల్స్ పట్టుకునేలా గాబరా గాబరా సాంగ్




ఈ మధ్యకాలంలో చిన్న సినిమాల హవా గట్టిగానే నడుస్తోంది. కంటెంట్ బాగుంటే ఆడియన్స్ బ్రహ్మరథం పడుతున్నారు. ఈ క్రమంలోనే యూవీ క్రియేషన్స్ సమర్పణలో వస్తున్న కపుల్ ఫ్రెండ్లీ సినిమా ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అశ్విన్ చంద్రశేఖర్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్‌పై అజయ్ కుమార్ రాజు.పి నిర్మించారు. ఈ సినిమా ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతోంది. ఈ మూవీలోని సెకండ్ సింగిల్ గాబరా గాబరా సాంగ్ ఇప్పుడు సోషల్ మీడియాలో బజ్ క్రియేట్ చేస్తోంది. ఆదిత్య రవీంద్రన్ కంపోజ్ చేసిన ఈ పాటను స్టార్ సింగర్ సంతోష్ నారాయణన్ తనదైన స్టైల్లో పాడారు. సాంగ్ వింటుంటే చాలా ఫ్రెష్‌గా, నేటి జనరేషన్ లైఫ్‌స్టైల్‌కు అద్దం పట్టేలా అనిపిస్తోంది. లైఫ్ మొత్తం గందరగోళంగా ఉన్నప్పుడు ఒక కుర్రాడి ఫీలింగ్స్ ఎలా ఉంటాయనేది ఈ సాంగ్‌లో క్లియర్ గా కనిపిస్తోంది. ఇక రాకేందు మౌళి అందించిన సాహిత్యం చాలా వెరైటీగా ఉంది. మనం రోజువారీ లైఫ్ లో ఫేస్ చేసే చిన్న చిన్న ఇబ్బందులు, కన్ఫ్యూజన్స్ ని సరదాగా లిరిక్స్ లో పొందుపరిచారు. బంతి భోజనంలో బంతిని వడ్డిస్తారా అంటూ సాగే లైన్స్ భలే ఫన్నీగా ఉన్నాయి. సంతోష్ నారాయణన్ వాయిస్ లో ఉండే ఆ కిక్ పాటని పదే పదే వినేలా చేస్తోంది. మ్యూజిక్ కూడా రొటీన్ కి భిన్నంగా చాలా కొత్తగా అనిపిస్తుంది. వీడియోలో హీరో సంతోష్ శోభన్ పెర్ఫార్మెన్స్ చాలా నేచురల్ గా ఉంది. ఆఫీస్ టెన్షన్లు, సిటీలో ట్రాఫిక్ కష్టాలు, ప్రయాణాల్లో పడే అవస్థలు ప్రతి ఒక్కరికీ రిలేట్ అయ్యేలా ఉన్నాయి. హీరోయిన్ మానస వారణాసి కూడా ఈ సాంగ్ లో చాలా సింపుల్ గా, పద్ధతిగా కనిపిస్తూ ఆకట్టుకుంది. వీరిద్దరి మధ్య ఉండే ఆ చిన్నపాటి ఎమోషన్ కూడా ఈ సాంగ్ లో బాగా ఎలివేట్ అయ్యింది.

## షూటింగ్ మొదలవ్వకముందే సునామీ సృష్టిస్తున్న

# అల్లు అర్జున్- లోకేశ్ మూవీ



టాలీవుడ్ స్టార్ హీరో అల్లు అర్జున్, కోలీవుడ్ సెన్సేషనల్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబినేషన్లో భారీ బడ్జెట్ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ‘ఏఏ-23’ వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ మూవీపై అంచనాలు ఊహకందని స్థాయికి వెళ్ళిపోయాయి. ఇంకా షూటింగ్ కూడా మొదలవ్వకముందే, కేవలం ఒక చిన్న అనౌన్స్‌మెంట్ వీడియోతోనే ఈ ప్రాజెక్ట్ ఇండియన్ సినిమా చరిత్రలో సరికొత్త రికార్డును క్రియేట్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ సినిమా ప్రకటన కోసం విడుదల చేసిన గ్లింప్స్ వీడియోకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఏకంగా 3.55 మిలియన్లకు (35 లక్షలకు) పైగా వ్యూస్ వచ్చాయి. ఇండియాలో ఒక సినిమా అనౌన్స్‌మెంట్ వీడియోకు ఈ స్థాయిలో సోషల్ మీడియాలో వ్యూస్ రావడం ఇదే మొదటిసారి కావడం విశేషం. సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ అందించిన పవర్ ఫుల్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఈ వీడియోను మరో లెవెల్‌కు తీసుకెళ్లింది. ఆ మ్యూజిక్ వింటుంటేనే ఫ్యాన్స్‌కు పూనకాలు వస్తుండటంతో, ప్రతి ఒక్కరూ ఆ ఆడియోను వాడుతూ రీల్స్ చేసేస్తున్నారు. ఈ అరుదైన ఘనతను నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ట్విట్టర్ ద్వారా ప్రకటించింది.‘పుష్ప’ లాంటి భారీ హిట్ తర్వాత అల్లు అర్జున్ చేయబోయే సినిమా కావడంతో దేశవ్యాప్తంగా ఈ ప్రాజెక్ట్‌పై భారీ అంచనాలు ఉన్నాయి. కేవలం ఒక నిమిషం గ్లింప్స్‌కే ఈ రేంజ్ రెస్పాన్స్ ఉంటే, ఇక ముందుముందు వచ్చే టీజర్, ట్రైలర్ ఇంకెన్ని రికార్డులను సాధిస్తాయో అని నెటిజన్లు వ్యాఖ్యానిస్తున్నారు.

# ధర్మా ప్రొడక్షన్స్ నుంచి బయటకు వచ్చేసిన జాన్వీ



బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ తీసుకున్న ఒక నిర్ణయం ఇండస్ట్రీని షాక్‌కి గురిచేస్తోంది. తనను ఇండస్ట్రీకి పరిచయం చేసి, వెన్నంటి నిలిచిన స్టార్ ప్రొడ్యూసర్ కరణ్ జొహార్‌కు ఆమె షాకిచ్చింది. ఆయనకు చెందిన ‘ధర్మా ప్రొడక్షన్స్’ టాలెంట్ మేనేజ్‌మెంట్ నుంచి బయటకు వచ్చేసింది. ఇకపై సొంతంగా తన కెరీర్ నిర్ణయాలు తీసుకుంటానని జాన్వీ ఫిక్స్ అయ్యింది.ఇన్నాళ్లూ ఏ సినిమా చేయాలి, ఏ బ్రాండ్‌కు ప్రచారం చేయాలి అన్నదంతా కరణ్ జొహార్ కనుసన్నల్లోనే జరిగేవి. దీంతో ఆమెపై ‘నెపో కిడ్’ ముద్ర బలంగా పడింది. ఆ విమర్శల నుంచి బయటపడటానికే జాన్వీ ఇప్పుడు ‘కలెక్టివ్ ఆర్టిస్ట్ నెట్‌వర్క్’ అనే కొత్త సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. తల్లి శ్రీదేవి లాగే స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుని స్టార్‌డమ్ సంపాదించాలని ఆమె గట్టిగా నిశ్చయించుకుంది.ప్రస్తుతం జాన్వీ ఫోకస్ మొత్తం సౌత్ సినిమాలపైనే ఉంది. ‘దేవర’తో భారీ విజయం సాధించిన ఆమె, ఇప్పుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ సరసన ‘పెద్ది’లో నటిస్తోంది. అంతేకాదు, అల్లు అర్జున్-అట్లీ కాంబినేషన్‌లో రాబోయే భారీ ప్రాజెక్ట్‌లోనూ జాన్వీ పేరు దాదాపు ఖరారైనట్లు సమాచారం. బాలీవుడ్ మేనేజ్‌మెంట్‌కు గుడ్‌బై చెప్పి, సౌత్ ప్యాన్-ఇండియా ప్రాజెక్టులతో కెరీర్ గ్రాఫ్‌ను నెక్స్ట్ లెవల్‌కు తీసుకెళ్లాలని జాన్వీ వేస్తున్న స్కెచ్ చూసి ఇండస్ట్రీలో అంతా షాక్ అవుతోంది.

# నాగ్ 100వ సినిమాలో స్పెషల్ లేడీ..?





టాలీవుడ్ సీనియర్ స్టార్ హీరో నాగార్జున తన 100వ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అయ్యారు. గత ఏడాది రెండు సినిమాలతో నాగ్ వచ్చినప్పటికీ అవి హీరోగా నటించిన సినిమాలు కాకపోవడంతో ఫ్యాన్స్ కొత్త సినిమా కోసం ఏడాది కాలంగా ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది ఖచ్చితంగా నాగార్జున 100వ సినిమా వస్తుందనే విశ్వాసంతో అభిమానులు ఉన్నారు. నాగార్జున 100వ సినిమా ఇప్పటికే ప్రారంభం అయింది అనేది ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం. కానీ ఇప్పటి వరకు సినిమా ఏ స్టేజ్ లో ఉంది అనే విషయాన్ని బయటకు రానివ్వడం లేదు. అసలు సినిమాను ప్రారంభించిన విషయాన్ని కూడా అధికారికంగా ప్రకటించలేదు. కానీ ఫ్యాన్స్ కి ఎప్పటికప్పుడు లీక్‌లు మాత్రం అందుతున్నాయి. అందులో భాగంగానే ఈ సినిమాలో టబు కీలక పాత్రలో కనిపించబోతుంది అనే వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. నాగార్జున 100వ సినిమా అప్డేట్స్... నాగార్జున, టబు కాంబో కి మంచి క్రేజ్ ఉంటుంది. అభిమానులు మాత్రమే కాకుండా అన్ని వర్గాల వారు వీరి కాంబోను ఎంజాయ్ చేస్తారు. వీరు చేసింది రెండు మూడు సినిమాలే అయినప్పటికీ కచ్చితంగా వీరి కాంబో ఇప్పటికీ వర్కౌట్ అయ్యేదే అన్నట్లుగా విశ్లేషకులు సైతం మాట్లాడుతూ ఉంటారు. అంతే కాకుండా వ్యక్తిగతంగా కూడా నాగార్జున, టబు సన్నిహితులు, స్నేహితులు ఇంకా ఇంకా అనే ప్రచారం ఉంది. ఆ విషయాన్ని పక్కన పెడితే సినిమా కోసం వీరిద్దరు చాలా కాలం తర్వాత కలవడం కన్ఫర్మ్ అన్నట్లుగా ఇండస్ట్రీ వర్గాల ద్వారా తెలుస్తోంది. నాగార్జునకి 100వ సినిమా చాలా ప్రత్యేకమైనది అనడంలో సందేహం లేదు. ఆ ప్రత్యేకమైన సినిమాలో నాగ్ కెరీర్‌లో చాలా స్పెషల్ లేడీ అయిన టబు నటించడం ద్వారా సినిమా మరింత ప్రత్యేకమైనదిగా మారుతుంది అని అక్కినేని అభిమానులతో పాటు ప్రేక్షకులు బలంగా నమ్ముతున్నారు. నాగార్జునకు జోడీగా టబు... టబు టాలీవుడ్‌కి ఈ మధ్య కాస్త దూరంగా ఉంటూ వస్తుంది. ఎక్కువగా హిందీ సినిమాలు చేస్తూ, ఇప్పటికీ స్టార్‌డంతో దూసుకు పోతున్న విషయం తెల్సిందే. హిందీలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటి టబు ఈ సినిమాలో నటించడం ద్వారా సినిమా క్రేజ్ పెరగడం మాత్రమే కాకుండా, బిజినెస్ కూడా పెరుగుతుంది అనేది నిర్మాతల అభిప్రాయంగా తెలుస్తోంది. అందుకే నాగార్జున బెంచ్ మార్క్ సినిమాలో టబును నటింపజేసేందుకు గాను సిద్ధం అయ్యారు. ఈ సినిమాకు తమిళ దర్శకుడు రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నాడు. నాగ్ ఈ మధ్య కాలంలో చేయని విభిన్నమైన నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని అంటున్నారు. నాగార్జునకు జోడీగా ఇప్పటికే ఒక యంగ్ హీరోయిన్ ను ఎంపిక చేయడం జరిగిందని, ఆ హీరోయిన్ తో పాటు టబు కూడా కనిపించబోతుంది. నాగ్ సినిమాలో టబు ఎలా కనిపిస్తుందా అనే ఆసక్తి అందరిలోనూ వ్యక్తం అవుతోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613